95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 03 సంచిక 74
ఆదివారం మే 31, 2026
పేజీలు 8 వెల-5




# ‘అదే జరిగితే ఎన్నికల్లో పోటీ చేయం’..

## BRSకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

- బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్
- ఉచిత విద్యుత్ నిలిపితే పోటీ చేయమన్న సీఎం
- రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్న వ్యాఖ్య
- బీజేపీ-బీఆర్ఎస్ కలిసి పోటీ చేస్తాయన్న ఆరోపణ
- హరీశ్‌రావుపై సంచలన వ్యాఖ్యలు
- ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్రతో చర్చల ప్రయత్నం
- 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటానన్న రేవంత్
- జీహెచ్ఎంసీ ఎన్నికలకు తొందర లేదన్న సీఎం



హైదరాబాద్: భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా? అని సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. “అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుంది. మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదు.

**‘హరీశ్‌రావు ఆ విషయం ఒట్టేసి చెప్పాలి’..**
కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలి. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన ఢిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎస్ఈలో జవాబుపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ సంస్థ.
కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు? 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదు” అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

## సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నిక



- కర్ణాటక సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నిక
- సీఎల్పీ సమావేశంలో ఏకగ్రీవ ఎంపిక
- డీకే పేరును ప్రతిపాదించిన సిద్ధరామయ్య

కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది.
మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు.

## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాసులను హడలెత్తిస్తోన్న పెద్దపులి



పోలవరం: గత నాలుగు నెలలుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాసులను హడలెత్తిస్తోన్న పెద్ద పులి.. మళ్లీ దాడులు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తోంది. ఇటీవల రాత్రి వేళల్లో పశువులపై దాడి చేస్తూ ... పోలవరం జిల్లాలో తిరుగుతూ కలకలం రేపుతోంది. పేజి 2లో ▶

## డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు అవాస్తవం: కోన శశిధర్


2లో

## జిందాల్ ‘వేస్ట్ టు ఎనర్జీ’ ప్లాంట్‌ను పరిశీలించిన పవన్ కల్యాణ్

**జిందాల్ ‘వేస్ట్ టు ఎనర్జీ’ ప్లాంట్‌ను సందర్శించిన పవన్**


2లో

- చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తిపై వివరాలు సేకరణ
- ప్లాంట్ వ్యయం, నిర్వహణపై ఆరా
- కాకినాడ ప్లాంట్ ఆలస్యంపై ప్రశ్న
- నవంబరు నాటికి అందుబాటులోకి తెస్తామని జిందాల్
- కాలుష్య నియంత్రణ చర్యలపై నివేదిక కోరిన పవన్
- పీసీబీ ఏడాదికి నాలుగుసార్లు నివేదిక ఇస్తోందని వెల్లడి

## పట్టణ పేదలకు పెద్దన్నరేవంత్ రెడ్డి కానుక

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

- తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
- ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు
- ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు


మిగతాది 2లో

పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

## బాల్క సుమన్ అరెస్ట్.. తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత


మిగతాది 2లో

- బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసిన నాంపల్లి పోలీసులు
- తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత
- పోలీసులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తల నిరసన
- బాల్క సుమన్‌పై నాన్ బెయిలబుల్ కేసు నమోదు
- మీడియాతో మాట్లాడిన తర్వాత అరెస్ట్

## తితిదేకు భారీ విరాళం అందించిన నీరా రాడియా


2లో

## గుంటూరు జీజీహెచ్ భవనంపై నుంచి దూకి రోగి ఆత్మహత్య



మిగతాది 2లో

## CBSE మార్కుల గందరగోళంపై విద్యార్థుల పోరాటం స్ఫూర్తిదాయకం: కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణలో 2019 ఇంటర్ ఫలితాలను తారుమారు చేసిన గ్లోబరీనా అనే సంస్థ.. తన పేరు మార్చుకుని, సీబీఎస్ఈ నుంచి కాంట్రాక్టును దక్కించుకుని, అంతకంటే పెద్ద గందరగోళాన్ని సృష్టించిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. సీబీఎస్ఈ మార్కుల వ్యవహారంపై పోరాడుతున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అధికారంలో ఉన్నవారిని వారు జవాబుదారీగా నిలబెడుతున్న తీరు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

మిగతాది 2లో

# సంపాదకీయం

## మోదీని రాహుల్ జయించగలడా?

గత సార్వత్రక ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకు యువ కాంగ్రెస్ శాసనసభ్యుడు ఒకరు నాకు తటస్థించారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీకి ఐదు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. నేను ఇవ్వగల సలహా ఒక్కటే ఉన్నదని చెప్పాను: వయనాడ్ నుంచి లోక్‌సభకు ప్రియాంకగాంధీ పోటీ చేయకూడదు. నా యీ సలహాను నిర్లక్ష్యం చేస్తారని నిశ్చితంగా చెప్పగలను అని ముక్తాయించాను.
రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఆయన నాయకత్వం పట్ల విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా భాసించారు. అయితే సార్వత్రక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ జమీగా అయిపోవడంతో భారత్ జోడో యాత్ర సత్ఫలితాలు వ్యర్థమైపోయాయి. ప్రియాంకగాంధీ వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక వాగాడంబరం ప్రదర్శించారు.
2024 సార్వత్రక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను ప్రధానమంత్రి కాబోయే వ్యక్తి అని కీర్తించడం ప్రారంభించారు. దేశ రాజధాని న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనతో ఏకీభవించారు. రెండు సంవత్సరాల తరువాత వెనుతిరిగి చూస్తే వారి ఆనందోత్సాహాలు తొందరపాటుతో కూడుకున్నవని అనిపిస్తోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కేవలం ఒకే ఒక్క రాష్ట్రం-- కేరళ--లో మాత్రమే కాంగ్రెస్ విజయం సాధించింది. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. ఒకప్పుడు కాంగ్రెస్ ఏలుబడిలో ఉన్న గుజరాత్, మధ్యప్రదేశ్, హర్యానాలో బీజేపీ స్వతస్సిద్ధ పాలకపక్షంగా భాసిల్లుతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేకపోతున్నారు. 2008లో కాంగ్రెస్ నాయకత్వాన్ని ఆయన లాంఛనంగా చేపట్టినప్పుడు దేశ వ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శాసనసభ్యుల సంఖ్య 1204 నుంచి ఇప్పుడు 676కి పడిపోయింది.
రాహుల్‌గాంధీని స్వయంగా కలిసి మాటా మంతీ జరిపాను. ఆయనతో నేను ఉత్తర ప్రత్యుత్తరాలూ సాగించాను. జవహర్‌లాల్ నెహ్రూ మునిమనవడు సద్వర్తనుడు, సందేహం లేదు. ఈ కొద్ది పాటి పరిచయం కూడా లేకపోయినప్పటికీ ఆయన పట్ల నాకు అపార సానుభూతి ఉండేది. ఆయన లోనైన వ్యక్తిగత విషాదాలే ఆ సానుభూతిని కలిగించాయి. యాభై ఐదు సంవత్సరాల వయసులో ఉన్న రాహుల్ తన తల్లి సంకల్పసాధనకు ఒక సాధనంగా మిగిలిపోయాడు. సోనియాగాంధీ ఆదేశం మేరకే ఆయన రాజకీయాలలో ప్రవేశించారనే విషయంలో ఎవరికీ సందేహం లేదు. ఆమె చెప్పిన విధంగానే కాంగ్రెస్‌కు సారథ్యం వహిస్తున్నారు. అయితే మన గణతంత్ర రాజ్యం మౌలిక విలువలు, మనుగడ ప్రమాదంలో పడిన ప్రస్తుత సందర్భంలో ప్రజాచర్చ మారాలి. అది స్పష్టంగా, కఠినంగానే కాకుండా క్రూరంగా కూడా జరగాలి. రాహుల్‌గాంధీ మంచి మనిషి, ఉత్తమ భారతీయుడే. అయితే బీజేపీ విద్వేషపాలనను అంతమొందించేందుకు ఆరాటపడుతున్నవారు తమ ప్రధాన ఆశాజ్యోతిగా రాహుల్‌ను చూడడాన్ని మానుకోవడం మంచిది.
ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీకి భావి సవాల్‌దారు అయిన రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు కొరవడ్డాయి. ఎన్నికల సంఘం పక్షపాత కార్యసరళి లాంటి సమస్యపై కూడా ఆయన నిర్విరామంగా పోరాడలేదు. 'ఓటు చోరీ'పై ఒకరోజు విలేఖర్ల సమావేశంలో పాల్గొని, మరుసటి రోజే యూరోప్ లేదా లాటిన్ అమెరికాకు వెళ్లిపోవడాన్నే దేశ ప్రజలు చూశారు. తన 22 ఏళ్ల రాజకీయ జీవితంలో భారత్ జోడో యాత్ర చేసిన కొద్ది నెలలు మాత్రమే ప్రజాసమస్యలపై ఆయన తదేక దీక్షతో శ్రద్ధ చూపడం జరిగింది. బీజేపీ నాయకులు అటువంటి దీక్షతో 365 రోజులూ రేయింబవళ్లు పనిచేస్తుంటారు. ఈ రోజుల్లో ఆయన తన రాజకీయ కార్యకలాపాలను చాలావరకు సామాజిక మాధ్యమాల ద్వారా నిర్వహిస్తున్నారు. ఆయన పోస్ట్‌లకు వెన్వెంటనే లైక్‌లు వెల్లువెత్తుతాయి. అయితే ఆయన వ్యాఖ్యలు 24 గంటలలోపే పూర్తిగా విస్మృతమయిపోతున్నాయి! 2004లో లోక్‌సభ సభ్యుడుగా ఎన్నికవక ముందు రాహుల్ ఎక్కడైనా ఏదైనా ఉద్యోగం చేశారా లేదా అన్నది ఎవరికీ తెలియదు. యూపీఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో మంత్రిపదవిని చేపట్టేందుకు ఆయన అంగీకరించలేదు. మరి ఆయన ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు ఎందుకు విశ్వసించాలి? గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని చేతకానితనం రాహుల్‌కు ఉన్నది. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధానమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని రాహుల్ కొనసాగిస్తున్నాడు.
సందర్భవశాత్తు చాలా మంది పట్టించుకోని ఒక వాస్తవాన్ని చెప్పవలసి ఉన్నది: అధికారం వంశపారంపర్య హక్కు కాదనే విషయాన్ని ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలు నిరూపించాయి. అసోంలో తరుణ్ గొగోయ్ కుమారుడు కాంగ్రెస్ ప్రచారానికి నాయకత్వం వహించడం బీజేపీ విజయానికి దోహదం చేసింది. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ తన మేనల్లుడు అభిషేక్‌కు అగ్రప్రాధాన్యమివ్వడం ఆమెకే నష్టదాయకమైనది. తమిళనాడులో స్టాలిన్ తన కుమారుడు ఉదయనిధిని అందలాలు ఎక్కించడం విజయ్ విజయానికి విశేషంగా తోడ్పడింది. కేరళలో పినరయి విజయన్ తన అల్లుడిని ప్రమోట్ చేయడం కాంగ్రెస్ విజయానికి సహాయపడింది. ఆయా పార్టీల జయాపజయాలకు ఇంకా చాలా కారణాలు ఉన్నప్పటికీ వంశపారంపర్య రాజకీయాలకు ప్రజల తిరస్కృతి వాటిలో మరింత ముఖ్యమైనది.

## గుంటూరు జీజీహెచ్ భవనంపై నుంచి దూకి రోగి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి
గుంటూరు: జీజీహెచ్ భవనంపై నుంచి దూకి రోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గుంటూరులో జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా ఉండి గ్రామానికి చెందిన చెన్నంశెట్టి శ్రీనివాస్ కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతూ ఈనెల 23న ఆసుపత్రిలో చేరారు. శనివారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లిన శ్రీనివాస్ ఆసుపత్రి భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్రీనివాస్ తాపీ మేస్త్రీగా జీవనం సాగించే వాడని, అతని భార్యత కొంత కాలం క్రితం మరణించినట్టు సమాచారం.

## CBSE మార్కుల గందరగోళంపై విద్యార్థుల పోరాటం స్ఫూర్తిదాయకం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
"గతంలో తెలంగాణలో గ్లోబరీనా వ్యవహారంపై బీఆర్ఎస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంది. ముగ్గురు సభ్యుల కమిటీ నివేదిక ఆధారంగా.. సంబంధిత అధికారులను తొలగించింది. అదేవిధంగా ఆ సంస్థపై కోర్టులో కేసు వేసింది. ఆ సంస్థ చరిత్రను సీబీఎస్ఈ విస్మరించింది. అసమర్థ సంస్థకు అనుకూలంగా ఉండేందుకే సీబీఎస్ఈ నిబంధనలను మార్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై కేంద్రం, విద్యాశాఖ మంత్రి సమాధానం చెప్పాలి. ఇటువంటి వ్యవస్థపై దేశ భవిష్యత్తును నిర్మించలేం" అని కేటీఆర్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు.

## బాల్క సుమన్ అరెస్ట్.. తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను నాంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ ఉన్నారన్న సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన పోలీసులతో బీఆర్ఎస్ కార్యకర్తలు వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు గో బ్యాక్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఆ తర్వాత పోలీసులతో బీఆర్ఎస్ న్యాయవాదులు మాట్లాడారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్‌పై నాంపల్లి పీఎస్‌లో నాన్ బెయిలబుల్ కేసు నమోదైందని, ఎలాంటి నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదని అబిడ్స్ ఏసీపీ తెలిపారు. పోలీసులు భారీగా మోహరించడంతో కొంత సేపటి తర్వాత బాల్కా సుమన్ తెలంగాణ భవన్ నుంచి బయటకు వచ్చి మీడియాతో మాట్లాడిన తర్వాత అరెస్ట్ చేసి తీసుకెళ్లారు.
కాంగ్రెస్ పాలకులు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్నారు: బాల్క సుమన్
"తెలంగాణ ఉద్యమంలోనూ నన్ను టార్గెట్ చేశారు. ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టి.. అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. ఇటీవల క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. అయినా, సరే ప్రజాప్రతినిధిగా ప్రభుత్వాన్ని నిరంతరం ప్రశ్నిస్తూనే ఉన్నా. మరోసారి నన్ను జైలుకు పంపాలని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్ నిర్ణయించారు. నన్ను జైల్లో పెట్టి పైశాచికానందం పొందాలని పాలకులు భావిస్తున్నారు. నాపై దృష్టి పెట్టే ముందు ప్రజల సమస్యలపై దృష్టి సారించాలి. సింగరేణిలో వందల కోట్ల విలువైన స్కాములు జరుగుతున్నాయి. సింగరేణి కుంభకోణాలమయంగా మారిపోయింది. కాంగ్రెస్ పాలకులు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్నారు. చట్టంపై, వ్యవస్థలపై, రాజ్యాంగంపై నమ్మకం ఉంది. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులకు సహకరిస్తా. నేను ఎక్కడికీ పారిపోలేదు.. పార్టీ కార్యక్రమంలో ఉన్నా. ప్రశ్నించే నేతలను వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది" అని బాల్క సుమన్ ఆరోపించారు.

## పట్టణ పేదలకు పెద్దన్నరేవంత్ రెడ్డి కానుక

మొదటిపేజీ తరువాయి
శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ - గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనీల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వాతావరణ సూచనలు

**తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం**
**ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

రాష్ట్రంలోని రైతులకు సమయానుకూల వాతావరణ సమాచారం, శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమంను రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం అధికారికంగా ప్రారంభించారు. తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా (డీఐఎల్ ఇండియా), ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా మరియు ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. ఈ సందర్భంగా ఎవిడెన్స్ యాక్షన్ సంస్థ కంట్రీ డైరెక్టర్ శ్రీ అంకుర్ గర్ న్యూఢిల్లీ నుండి జూమ్ ద్వారా పాల్గొని, తమ సంస్థ రైతుల కోసం కృత్రిమ మేధస్సు ఆధారంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను మంత్రి గారికి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది తెలంగాణ రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి మరియు ప్రత్యేకంగా మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు.
తెలంగాణ ప్రభుత్వంతో కలిసి భవిష్యత్తులో మరిన్ని సేవలను రైతులకు అందించేందుకు కృషి

## గొడ్డలి పార్టీ అంశం.. సైకోలో ఫ్రస్టేషన్ పెరుగుతోంది: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి
**బక్కని నర్సింహులు వ్యాఖ్యలు సరికాదు: చంద్రబాబు**
తెదేపా జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌ఛార్జులు, ముఖ్యనేతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమావేశమయ్యారు. హైబ్రిడ్ మహానాడు విజయవంతమైందన్నారు. మహానాడు సందర్భంగా తెలంగాణ తెదేపా నేత బక్కని నర్సింహులు చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి తప్పుపట్టారు. తెలంగాణపై ఆయన చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఏ ఒక్కరీ మనోభావాలు దెబ్బతీయకూడదని సూచించారు. తెలుగు జాతి ఒక్కటేనని చెప్పారు. తెదేపా పుట్టిందే తెలంగాణ గడ్డపై అని గుర్తుచేశారు. ఆ రాష్ట్రంలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉందన్నారు.
ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. రాజ్యసభ స్థానాలకు అవకాశం కల్పించాలని పలువురు ఆశావహులు ఆయన్ను కోరారు. వర్ల రామయ్య, కంభంపాటి రామ్మోహన్‌రావు, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను పరిశీలించిన పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి
గుంటూరు: నాయుడుపేటలోని జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ ప్లాంట్‌లో చెత్త నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్లాంట్ ఏర్పాటు వ్యయం, నిర్వహణ గురించి పవన్ ఆరా తీశారు. విద్యుత్ ఉత్పత్తి, యూనిట్ విక్రయ ఛార్జీలను ప్లాంట్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. కాకినాడ జిందాల్ ప్లాంట్ ఇంకా ఎందుకు వినియోగంలోకి రాలేదని డిప్యూటీ సీఎం ప్రశ్నించగా.. నవంబరు లోపు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. విద్యుత్ ప్లాంట్లలో కాలుష్యంపై, కాలుష్య నియంత్రణ చర్యలపై నివేదిక ఇవ్వాలని పవన్ కోరారు. ఏడాదికి నాలుగుసార్లు పీసీబీ నివేదిక ఇస్తోందని జిందాల్ ప్రతినిధులు తెలిపారు.

## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాసులను హడలెత్తిస్తోన్న పెద్దపులి

మొదటిపేజీ తరువాయి
ఇప్పటివరకు రాజమహేంద్రవరం అటవీ పరిధిలో సంచరించిన పెద్దపులి.. మళ్లీ గంగవరం మండలంలోకి ప్రవేశించింది. పులి సంచారంతో ఆయా గ్రామాల ప్రజలు హడలిపోతున్నారు. నిన్న ఏలేరు రిజర్వాయర్ బ్యాక్ వాటర్, ఆర్డీపురం పరిసరాల్లో సంచరించింది. గతంలో పులిని బంధించినపుడు .. పులి మెడకు రేడియో కాలర్ పరికరాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో పులి ఎక్కడుందనే కచ్చిత వివరాలను తెలుసుకుంటున్నారు.
పోలవరం జిల్లాలోని వేములోవ, పిడతమామిడి, రాములుదేవపురం, వడ్డిచెరువు గ్రామాల్లో అటవీ శాఖ అధికారులు పర్యటించి అక్కడి ప్రజలను అప్రమత్తం చేశారు. నాలుగు నెలల్లో 20 పశువులపై పెద్దపులి దాడి చేసిందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి, తెల్లవారుజాము సమయాల్లో ప్రజలు ఒంటరిగా అడవి వైపు వెళ్లవద్దని డీఎఫ్‌వో సూచించారు. పశువులను బయటకు వదలొద్దని విజ్ఞప్తి చేశారు. పులి దాడిలో మృతి చెందిన పశువులకు నష్టపరిహారం అందిస్తామని ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో ప్రత్యేక రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగాయని... వీలైనంత త్వరలో పట్టుకుంటామని అధికారులు తెలిపారు. దట్టమైన అడవి కావడం వల్ల పులిని బంధించడం కొంత ఇబ్బందిగా మారిందని చెబుతున్నారు.

## డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు అవాస్తవం: కోన శశిధర్

మొదటిపేజీ తరువాయి
అమరావతి: డీఎస్సీ నిర్వహణపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. డీఎస్సీని పూర్తి పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. మెరిట్ ఆధారంగానే నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. డీఎస్సీ ప్రశ్నపత్రాలను ఎవరూ లీక్ చేయలేరన్నారు.
"డీఎస్సీలో 16,347 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం. 3.36 లక్షలమంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. 154 టీసీఎస్ అయాన్ సెంటర్లలో, 89 సెషన్లలో పరీక్షలు నిర్వహించాం. 15,941 మందికి నియామకపత్రాలు ఇచ్చాం. డీఎస్సీపై 226 కేసులు వేసినా.. రికార్డు సమయంలో 148 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశాం. డీఎస్సీలో టెట్‌కు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. తొలిసారి ఎస్సీ సబ్‌క్లాసిఫికేషన్, హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేశాం. అక్రమాలకు తావులేకుండా ప్రతీది ఆన్‌లైన్ విధానంలో చేశాం. 24 రోజులపాటు వేర్వేరు షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహించడం వల్ల నార్మలైజేషన్ చేశాం.
ఆరు నుంచి 10 మంది నిపుణులు కూర్చొని ఒక్కో సబ్జెక్టుకు ప్రశ్నపత్రాలు తయారు చేస్తారు. ఒక్కో సబ్జెక్టుకు 3 వేల ప్రశ్నలు రూపొందిస్తారు. అనంతరం వాటిని టీసీఎస్ సర్వర్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఇద్దరు మాత్రమే ఈ పని చేస్తారు. అనంతరం సిస్టమ్‌లో ఎన్‌క్రిప్ట్ అయ్యి ఉన్న ప్రశ్నపత్రాలు డీక్రిప్ట్ అవుతాయి. జంబ్లింగ్ విధానంలో అభ్యర్థులకు వేర్వేరుగా ప్రశ్నలు వస్తాయి. దేశంలోని చాలా ప్రభుత్వ సంస్థలు టీసీఎస్ అయాన్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నాయి. టీసీఎస్ అయాన్ సాఫ్ట్‌వేర్‌లో ఎలాంటి అక్రమాలకూ అవకాశం లేదు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఉంటాయి. పరీక్ష నిర్వహణ సమయంలోనూ ఎలాంటి అక్రమాలూ జరిగే అవకాశం లేదు.
అభ్యర్థుల మార్కులను వెబ్‌సైట్‌లో ప్రచురించాం. మార్కులు ప్రచురించలేదని కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. దరఖాస్తు సమయంలోనే అన్ని సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలని చెప్పాం. కొందరు అభ్యర్థులు ఈ నిబంధన సడలించాలని కోరడంతో మార్చాం. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను పిలిచాం. డీఎస్సీలో అక్రమాలు చేయాల్సిన అవసరం ఎవరికీ లేదు. అర్హత ఉన్నవాళ్లను ఎవరినీ పక్కన పెట్టలేదు. అభ్యర్థులు అడిగిన ప్రతి ప్రశ్నకూ సమాధానం చెప్పాం" అని కోన శశిధర్ చెప్పారు.

## తితిదేకు భారీ విరాళం అందించిన నీరా రాడియా

మొదటిపేజీ తరువాయి
తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానానికి భారీ విరాళం అందింది. ఒక విద్యుత్ బస్సుతో పాటు వైకుంఠ క్యూ కాంప్లెక్సు ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌కు ఉపయోగపడే 15 యాపిల్ ట్యాబ్‌లను నీరా రాడియా అందజేశారు. శ్రీవారి ఆలయం ఎదుట విద్యుత్ బస్సుకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం బస్సు తాళం, ట్యాబ్‌లను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరికి.. దాత అందించారు. అనంతరం ఛైర్మన్, ఇతర అధికారులు బస్సులో ప్రయాణించి బస్సు సామర్థ్యాన్ని పరీక్షించారు. తితిదేలో మొత్తం 20 ధర్మరథం బస్సులు ఉంటే.. వాటిలో 14 విద్యుత్ బస్సులు ఉన్నాయని అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. ధర్మరథం బస్సులు 380 ట్రిప్పుల ద్వారా 21 బస్ స్టాప్‌లలో భక్తులకు సేవలందిస్తున్నాయని తెలిపారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**»జూన్ 2వ తేదీ నుండి ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా సౌకర్యం**

**»పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి**

**95 న్యూస్ పరిగి**

పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా శక్తి వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 42 స్వయం సహాయక సంఘాలకు రూ.4 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజ్ అందజేశారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఉత్తమంగా పనిచేసిన ఐదు మంది ఏ ఎల్ ఎఫ్ లకు సన్మానం చేశారు. అనంతరం ఉల్లాస్ కార్యక్రమంలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళల ఆర్థికాభివృద్ధి, సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతోందని ఈ పథకం వల్ల మహిళలందరూ సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేర్లపైనే మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పరిగి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం జరిగిందని తాజాగా మరో 2000 ఇళ్లను మహిళల పేర్లపై మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. కొత్త రేషన్ కార్డులను అందజేయడం జరుగుతోందని, ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా



సౌకర్యం కల్పించే పథకాన్ని జూన్ 2వ తేదీ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హనుమంతు కమల్, పరిగి మండల అధ్యక్షుడు జి. వెంకట్ రాములు ,పట్టణ అధ్యక్షులు జి.రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్,మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు అఖిల శ్రీనివాస్, లక్ష్మీ చంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు అక్బర్, ఆనెం అంజనేయులు,ఎస్టీ సెల్ అధ్యక్షులు తౌర్య నాయక్, సీనియర్ నాయకులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,గొల్ల మల్లేష్ యాదవ్,రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అవగాహన సమావేశం



ముషీరాబాద్ నియోజకవర్గంలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=)" కార్యక్రమంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే.టి. రామారావు (కేటీఆర్) గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ నగేష్ ముదిరాజ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రాధాన్యత, ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ, పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణపై కేటీఆర్ గారు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**95 న్యూస్ పరిగి**

పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి జగన్ ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గంలోని వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో యూత్ కాంగ్రెస్ కమిటీలను మరింత బలోపేతం చేసి, పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ గ్రామ స్థాయి నుంచి సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయాలని ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని సూచించారూ.





**పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలి..!**


పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల కారణంగా సామాన్య ప్రజలు, రైతులు,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా పరిగి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్యాస్ సిలిండర్‌ను భుజాన మోసుకుంటూ, కారును తాడుతో లాగుతూ కేంద్ర ప్రభుత్వ ధరల పెంపు విధానాలపై ఆందోళన వ్యక్తం చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో ప్రజలపై అదనపు భారం పడుతోందని,నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరుగుతున్నాయనికేంద్ర ప్రభుత్వం వెంటనే ధరల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# టీజీ ఈసెట్-2026లో ప్రతిభ చాటిన తనుకు పూజిత

**హర్షం వ్యక్తం చెందిన తల్లిదండ్రులు**

**కాప్రా సర్కిల్, మే 29,**






తెలంగాణ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఈసెట్ -2026)లో మౌలాలి ప్రాంతం ఎంజే కాలనీకి చెందిన తనుకు పూజిత ప్రతిభ కనబరిచింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో పరీక్ష రాసిన ఆమె మొత్తం 200 మార్కులకు గాను 145 మార్కులు సాధించి అర్హత పొందింది. ఇంటిగ్రేటెడ్ ర్యాంక్‌లో 22వ స్థానం, బ్రాంచ్ ర్యాంక్‌లో 10వ స్థానం సాధించి కుటుంబ సభ్యులు, అధ్యాపకులకు గర్వకారణంగా నిలిచింది. పూజిత డిప్లొమాలో కంప్యూటర్ ఇంజినీరింగ్ (సీఎంఈ) అభ్యసించింది. ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ అధ్యాపకుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ ర్యాంకు సాధించినట్లు తెలిపింది. చిన్నతనం నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ పదో తరగతిలో స్కూల్ టాపర్‌గా నిలిచి, రాష్ట్రవ్యాప్తంగా 17వ ర్యాంకు సాధించిందని తల్లిదండ్రులు తనుకు దశరథ రాములు, కళ్యాణి తెలిపారు. 18000 వేల మంది పరీక్ష రాస్తే మా కూతురుకు 10 ర్యాంక్ రావడం, థాట్ వర్క్స్ కంపెనీలో 8 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం రావడం మాకెంతో ఆనందంగా ఉందని

పూజిత విజయంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు, ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలిపారు.

# డబ్బులు ఇస్తే ఓకే... లేకుంటే నో అక్రిడేషన్.?

**»ఫ్రీలాన్సర్ అక్రిడేషన్ల రిజెక్ట్ పై తీవ్ర ఆరోపణలు**

**»ప్రెస్ అకాడమీ, అక్రిడేషన్ కమిటీ సభ్యుల పై జర్నలిస్టు సంఘాల మండిపాటు**

హైదరాబాద్:

తెలంగాణలో ఫ్రీలాన్సర్ జర్నలిస్టుల అక్రిడేషన్ల వ్యవహారం మరోసారి వివాదాస్పదంగా మారింది. అక్రిడేషన్ కార్డుల మంజూరులో పారదర్శకత లేదని, అర్హత ఉన్న అనేక మంది జర్నలిస్టులను చిన్నచిన్న కారణాలు చూపించి తిరస్కరించారని జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. "డబ్బులు ఇస్తే అక్రిడేషన్.. లేకుంటే రిజెక్షన్" అనే ఆరోపణలు ఇప్పుడు మీడియా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

ఫ్రీలాన్సర్ జర్నలిస్టుల దరఖాస్తులను పరిశీలిస్తున్న అక్రిడేషన్ కమిటీ తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దశాబ్దాలుగా జర్నలిజంలో పనిచేస్తున్నవారికి కూడా కార్డులు నిరాకరించడం వెనుక అసలు కారణాలేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అర్హత, అనుభవం, సేవల కంటే డబ్బు, కమండేషన్ల అంశాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పేరుకే కమిటీ.. నిర్ణయాలు ముందే ఫిక్సా.?**

అక్రిడేషన్ కమిటీ సమావేశాలు కేవలం నామమాత్రంగానే జరుగుతున్నాయని, ఎవరికీ కార్డు ఇవ్వాలి, ఎవరిని తిరస్కరించాలనే అంశాలు ముందే అంతర్గతంగా నిర్ణయించబడుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కమిటీ సభ్యులు, వాళ్ల వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జర్నలిస్టు సంఘాల నుంచి వినిపిస్తున్నాయి.

కొంతమంది జర్నలిస్టుల ఆవేదన, "అర్హతలన్నీ ఉన్నా చిన్నచిన్న కారణాలతో కావాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తిరస్కరిస్తున్నారు. అదే కొందరికి మాత్రం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అక్రిడేషన్ కార్డులు మంజూరు అవుతున్నాయి. ఈ వ్యత్యాసానికి కారణమేంటి.? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**చైర్మన్‌పై విమర్శల వెల్లువ..**

ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వ్యవహారశైలిపై కూడా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సీనియర్లకు, ఫ్రీలాన్సర్ జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఈయన వ్యవహారం చూస్తుంటే ప్రస్ అకాడమీ అంటేనే జర్నలిస్టులకు అసహ్యం వేసే విధంగా వ్యవహార ఉందని ప్రెస్ అకాడమీ చైర్మన్ అయినప్పటినుండి రిపోర్టర్లకు ఎలాంటి ఉపయోగం లేదని, నలుగురికి ఉపయోగపడవలసిన చైర్మన్ రిపోర్టర్ లనే టార్గెట్ చేస్తూ వాళ్లకు అక్రిడేషన్లు రాకుండా అడ్డుకోవడం విడ్డూరంగా మారింది. అక్రిడేషన్ ప్రక్రియపై స్పష్టమైన ప్రమాణాలు ప్రకటించకుండా, తిరస్కరణలకు సరైన కారణాలు తెలియజేయకపోవడం అనుమానాలకు తావిస్తోందని, అక్రిడేషన్ కార్డుల జారీ తర్వాత పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి కోర్టును ఆశ్రయిస్తామని జర్నలిస్టు సంఘాలు పేర్కొంటున్నాయి.

**ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని జర్నలిస్టుల డిమాండ్..**

జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే చిన్న పత్రికలను ఎం ప్యానల్ మెంట్ చేయకుండా తీవ్ర అన్యాయం చేశారని ఇప్పుడు దానికి తోడు అక్రిడేషన్లను తగ్గించి జర్నలిస్టుల గొంతు కోస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అక్రిడేషన్ ప్రక్రియపై స్వతంత్ర విచారణ జరిపి, అర్హులైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరుతున్నాయి. అక్రిడేషన్ కమిటీ నిర్ణయాలను బహిరంగంగా ప్రకటించి, పూర్తి పారదర్శకత తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. సీనియర్లు అయిన ఫ్రీలాన్సర్ జర్నలిస్టుల హక్కులు కాపాడాల్సిన వ్యవస్థే వివాదాల కేంద్రంగా మారడం ఆందోళన కలిగిస్తోందని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని మీడియా వర్గాలు కోరుతున్నాయి. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డినే జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడు అనే అభిప్రాయం జర్నలిస్టు వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

# బి.ఆర్.ఎస్. పార్టీ నేతలు అప్రమతంగా వ్యవహరించి ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో అర్హుల ఓట్లు పోకుండా జాగ్రత్త

**సికింద్రాబాద్ రిపోర్టర్ దొంతి నవీన్**



సికింద్రాబాద్ : బీ.ఆర్.ఎస్. పార్టీ నేతలు అప్రమతంగా వ్యవహరించి ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో అర్హుల ఓట్లు పోకుండా జాగ్రత్త పడాలని సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. జూన్ 3 వ సికింద్రాబాద్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్. పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరగనున్న నేపధ్యంలో శనివారం తార్నాక మునిసిపల్ డివిజన్ బీ.ఆర్.ఎస్. పోలింగ్ బూత్ కమిటీ లు, ముఖ్య నేతల సమావేశం సితఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ జూన్ 3వ తేదిన ఉదయం 9 గంటలకు సితాఫలమండీ లో బీ.ఆర్.ఎస్. ప్రతినిధుల సమావేశం నిర్వహించ నున్నట్లు తెలిపారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసేందుకు ముఖ్య అతిధిగా బీ.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు హాజరవుతారని, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహ్మూద్ అలీ, శాసనసభ్యులు ముటా గోపాల్, కాలేరు వెంకటేష్ లతో పాటు నేతలు పాల్గొంటారని తెలిపారు. పార్టీ శ్రేణులు విధిగా ఈ సమావేశానికి హాజరు కావాలని సమావేశంలో ప్రసంగించిన బీ.ఆర్.ఎస్. యువ నేత రామేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. సమావేశంలో సమన్వయకర్తలు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# బీసీ కులాల అభ్యున్నతికి పాటు పడుతూ అన్ని కులాలను ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమించాలి

**»బేరి రామచంద్ర యాదవ్ పిలుపు**

**95 న్యూస్**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టి మోహన్ యాదవ్ ఎంపికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ అభినందనలు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆశీస్సులతో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. అరుణ్ కుమార్ నాయకత్వంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ తెలంగాణ రాష్ట్ర జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షెట్టి వంశీ మోహన్ యాదవ్ ని నియమించగా ఆయనను బేరి రామచంద్ర యాదవ్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పర్యటించాల్సిన బాధ్యత షెట్టి మోహన్ యాదవ్ పై ఉందని గుర్తు చేశారు. బిసి కులాలను ఐక్యం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ కులాల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. యువత



బీసీల రాజ్యాం సాధించే వరకు ఉద్యమ బాట పట్టాలని కోరారు. ఆర్. కృష్ణయ్యను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బుజ్జసత్యం అధ్యక్షతన మాజీ స్పీకర్ మధుసూదన చారి, బీసీ ఉద్యమ నేతలు నారగోని గౌడ్, యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, కార్యదర్శి మేకల లలిత యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయిని, బీసీ సంఘాలటీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, జాతీయ బీసీ సంఘం నాయకులు వెంకటేష్ ముదిరాజ్, మల్లేష్ యాదవ్, రజక సంఘం లాల్ కృష్ణ పరిగి, పద్మశాలి సంఘం కిషోర్, గౌడ సంఘం కిరణ్, యాదవ్ సంఘం కృష్ణ, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, మేదరి మహేంద్ర సంఘం అశోక్, మైనార్టీ సంఘం రఫిక్, బిసి సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజు, బీసీ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# జలమండలిలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన ఈ-వ్యర్థాల రీసైక్లింగ్

జలమండలి ప్రధాన కార్యాలయం, వివిధ విభాగాల్లో గత 15 నుండి 20 సంవత్సరాలుగా నిల్వలో ఉన్న ఈ-వ్యర్థాలు (జు-ఔురివ), వాడుకలో లేని ఐటీ పరికరాల శాస్త్రీయ నిర్వహణ, రీసైక్లింగ్ ప్రక్రియను ప్రారంభించింది.
ఈ-వ్యర్థాల సేకరణ, రవాణా మరియు పర్యావరణ హిత రీసైక్లింగ్ కోసం తెలంగాణ గ్రీన్ టెక్నాలజీ సర్వీసెస్ (౧+టూ) ద్వారా ఓ రిఫైనింగ్ సంస్థను అధికారిక ఏజెన్సీగా నియమించింది.
నిర్వహణకు ఎంపిక చేసిన వస్తువుల్లో పాత ప్రింటర్లు, సీఆర్‌టీఈ (జ=) మానిటర్లు, సీపీయూలు, యూపీఎస్ వ్యవస్థలు, ఇతర కాలం చెల్లిన ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయి.



వీటిని ప్రస్తుత ఈ-వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, పర్యావరణ పరిరక్షణ మార్గదర్శకాలకు అనుగుణంగా సురక్షితంగా, బాధ్యతాయుతంగా రీసైక్లింగ్ చేయనున్నారు.
పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం ద్వారా హరితాభివృద్ధికి జలమండలి తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తోంది. పాత ఎలక్ట్రానిక్ పరికరాల రీసైక్లింగ్ ద్వారా వ్యర్థాల నిర్వహణలో ఆదర్శప్రాయ చర్యలు చేపడుతున్నారు.
ప్రస్తుతం ఈ-వ్యర్థాల లోడింగ్, తరలింపు ప్రక్రియ కొనసాగుతోందని, వాటిని అధీకృత రీసైక్లింగ్ కేంద్రానికి తరలించి పర్యావరణహిత పద్ధతుల్లో నిర్వహించనున్నట్లు జలమండలి వెల్లడించింది.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి -- SIRను రద్దు చేయాలి -- నాలుగు లేబర్ కోడ్లు ఉపసంహరించాలి.

## CPIML మాస్ లైన్ డిమాండ్

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలని, ఓటు హక్కును హరించే ూ×=ను రద్దు చేయాలని, యాజమాన్యానికి అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ జూ×(మీ) మాస్ లైన్ కేంద్ర కమిటీ ఇచ్చిన దేశవ్యాప్త నిరసనల పిలుపులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పార్టీ ఆధ్వర్యంలో కొంపల్లిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జూ×(మీ) మాస్ లైన్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం. హన్మేశ్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ భారతదేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం నిరంతరం పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్‌పై అధిక పన్నులు విధించడం వల్లే ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. ఎన్నికల సమయంలో ధరలు పెరగవని చెప్పిన ప్రధాని నరేంద్ర మోదీ, ఎన్నికల అనంతరం మళ్లీ పెంపులు




ప్రారంభించారని ఆరోపించారు. ఇటీవల పెట్రోల్, డీజిల్, కమర్షియల్ గ్యాస్, డొమెస్టిక్ గ్యాస్ ధరలు పెరగడంతో చిన్న వ్యాపారులు, ఆటో కార్మికులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్యాస్ ధరల పెరుగుదల కారణంగా హోటళ్లలో ఆహార పదార్థాల ధరలు కూడా భారీగా పెరిగాయని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌పై విధిస్తున్న పన్నులను తగ్గించి ప్రజలపై భారాన్ని తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ గ్రేటర్ నాయకుడు వి ప్రవీణ్ అధ్యక్షత వహించగా, జూ×(మీ) మాస్ లైన్ సెక్రటేరియట్ సభ్యులు సదానందం, ూౠఔ రాష్ట్ర అధ్యక్షురాలు డి. స్వరూప, ూౠఔ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ అధ్యక్షురాలు లక్ష్మీబాయి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు వెంకటేష్, తదితరులు పాల్గొని ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ ఆటో కార్మికులకు ూా+ గ్యాస్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కార్మికుల జీవనం రోజురోజుకూ దుర్భరమవుతోందని తెలిపారు. కనీస వేతనం రూ.26,000 ఉండాల్సిన పరిస్థితిలో రూ.10,000--15,000 వేతనాలతో జీవనం సాగించడం కష్టంగా మారిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి, సంక్షేమ పథకాలను కొనసాగించాలని ప్రభుత్వాలను కోరారు. అలాగే యుద్ధాలు, ప్రజలపై మోపుతున్న ఆర్థిక భారాల విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించే వరకు, ూ×=ను రద్దు చేసే వరకు, నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించే వరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు.
ఎం. హన్మేశ్

# విద్యార్థులపై పెట్టుబడి... భవిష్యత్ తెలంగాణపై పెట్టుబడే

### దళిత, గిరిజన ,బడుగు బలహీన వర్గాల విద్యకు రేవంత్ సర్కార్ పెద్దపీట
### గిరిజన గురుకులాలు దేశానికే ఆదర్శం
### గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




విద్యను ఖర్చుగా కాకుండా భవిష్యత్ తరాలపై చేసే అత్యంత విలువైన పెట్టుబడిగా భావిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పేర్కొన్నారు.
నేడు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు రేపు దేశ ఆర్థిక వ్యవస్థకు, రాష్ట్రాభివృద్ధికి, కుటుంబాల ఆర్థిక సాధికారతకు ప్రధాన శక్తిగా మారుతారని ఆయన అన్నారు. అకాడమిక్ సక్సెస్ మీట్ 2026ఆ"జనజాతీయ గరిమ ఉత్సవ్ -- బిర్సా లివ్స్ ఇన్ న్యూ భారత్" కార్యక్రమంలో భాగంగా శనివారం బాబు జగ్జీవన్ రావు భవన్ నిర్వహించిన ౧+ఒ=జు×ూ , ఈఎంఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల వార్షిక విజయోత్సవ సభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం కేవలం పరీక్షా ఫలితాల వేడుక మాత్రమే కాదని, గిరిజన విద్యార్థుల ఆత్మవిశ్వాసం, పట్టుదల, ప్రతిభ, సాధికారతకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. బిర్సా ముండా, కొమురం భీం, రాంజీ గోండ్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు.

## విద్య ద్వారానే సామాజిక న్యాయం

తెలంగాణలో సామాజిక న్యాయం కేవలం నినాదం కాదని, విద్య ద్వారా బడుగు వర్గాలకు సాధికారత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టిలో విద్యే పేదరిక నిర్మూలనకు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి పేద విద్యార్థి ప్రపంచ స్థాయి అవకాశాలు అందుకునేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఒక విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగం సాధిస్తే కేవలం ఒక కుటుంబం మాత్రమే కాదు, ఒక తరం అభివృద్ధి చెందుతుందని, వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అందుకే విద్యారంగంలో ప్రభుత్వం భారీ పెట్టుబడులు పెడుతోందని చెప్పారు.

## దేశానికి ఆదర్శంగా గిరిజన గురుకులాలు

తెలంగాణ గిరిజన గురుకులాలు నేడు దేశవ్యాప్తంగా ఆదర్శ విద్యాసంస్థలుగా నిలుస్తున్నాయని మంత్రి తెలిపారు. 82 వేల మందికి పైగా విద్యార్థులకు నాణ్యమైన ఉచిత నివాస విద్య అందిస్తున్న ఈ సంస్థలు విద్యా ప్రమాణాల్లో కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సీ ఫలితాల్లో 98.86 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా, 56 విద్యాసంస్థలు వంద శాతం ఫలితాలు సాధించాయని తెలిపారు. ఇంటర్మీడియట్‌లో 86.53 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషమన్నారు. జేఈఈ, నీట్, ఈఏపీసెట్ తదితర జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు 2,500 మందికి పైగా గిరిజన విద్యార్థులు దేశంలోని అత్యున్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందడం గర్వకారణమన్నారు. ఈ విజయాల వెనుక విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల విశ్వాసం ప్రధాన కారణమని మంత్రి కొనియాడారు.

## ధర్మపురిలో బాలికల సైనిక్ స్కూల్‌కు ప్రతిపాదనలు

ధర్మపురి నియోజకవర్గంలోని గిరిజన బాలికల కోసం ఆరో తరగతి నుంచి డిగ్రీ వరకు సమగ్ర విద్య అందించే సైనిక్ స్కూల్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి వెల్లడించారు. ఈ ప్రతిపాదనలకు త్వరలోనే ఆమోదం లభించనుందని తెలిపారు .

## ఉద్యోగులకు ప్రభుత్వం వరాలు

గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న 1,185 మంది పార్ట్‌టైం ఉద్యోగుల గౌరవ వేతనాల పెంపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. ప్రిన్సిపల్ గ్రేడ్-×× నుంచి గ్రేడ్-× వరకు ప్రమోషన్ అవకాశాలను 70 శాతం నుంచి 100 శాతానికి పెంచుతూ సవరణలు చేపట్టిందన్నారు. అదేవిధంగా ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్స్‌కు నెలకు రూ.5,000 ప్రత్యేక గౌరవ వేతనం, డిప్యూటీ వార్డెన్లకు ప్రత్యేక భత్యం పెంపు, వైస్ ప్రిన్సిపాల్స్‌కు అదనపు ప్రోత్సాహక భత్యాల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వివరించారు.

## మౌలిక వసతులకు భారీ నిధులు

గురుకులాల్లో విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. రూ.72.83 కోట్లతో మరమ్మతులు, నిర్వహణ పనులకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆధునిక మాడ్యులర్ కిచెన్ల ఏర్పాటుకు రూ.25 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలన్న లక్ష్యంతో అన్ని విద్యాసంస్థలకు ఎఫ్ఎస్-ఎస్ఏఐ నుంచి "ఈట్ రైట్" సర్టిఫికేషన్ సాధించినట్లు చెప్పారు. పోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ.565.32 కోట్ల నిధులు విడుదల చేయడం ద్వారా వేలాది మంది గిరిజన విద్యార్థులకు ప్రయోజనం కలిగిందన్నారు

## పరిశోధన, ఆవిష్కరణలకు ప్రోత్సాహం

విద్యార్థులను ప్రపంచ స్థాయి అవకాశాలతో అనుసంధానించేందుకు పలు ప్రముఖ జాతీయ, సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని మంత్రి తెలిపారు.
సీఎస్ఐఆర్--ఐఐసీటీతో కలిసి రీసెర్చ్, ట్రైనింగ్, అకడమిక్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.
గాంధీ మెడికల్ కాలేజ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ భాగస్వామ్యంతో రూ.1.30 కోట్ల వ్యయంతో "అనీమియా ముక్త్ భారత్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో రక్తహీనత నివారణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.
గిరిజన విద్యార్థులు తమ నేపథ్యం ఏదైనా సరే పెద్ద కలలు కనాలని మంత్రి సూచించారు. తండాలు, గూడాలు, మారుమూల గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా ఎదిగే సామర్థ్యం కలిగి ఉన్నారని అన్నారు. వారి విజయం కుటుంబాలను మాత్రమే కాదు, సమాజాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు నడిపిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రజాగాయకుడు నరసయ్య (నల్గొండ గద్దర్) ఆలపించిన అంబేద్కర్ గీతం విద్యార్థులను విశేషంగా ఉత్తేజపరిచింది. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థ లో ఎస్ ఎస్ సి (1కొష్ట్ర), ఇంటర్ ,ఐఐటి జేఈఈ , నీట్ లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన అలాగే విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను మంత్రులుమెమెంటోలు శాలువలతో , నగదు పురస్కారం చెక్కులు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి ఒ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ ఔసఞూ అద్దంకి దయాకర్, మీూాం నవీన్ యాదవ్, వెడ్మా బొజ్జు, , ౧+ఒ=జు×ూ కార్యదర్శి సీతాలక్ష్మి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, టీసీఆర్ అండ్ టీఐ డైరెక్టర్ డాక్టర్ సముజ్వల, సీఎస్ఐఆర్-ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుండి మెట్రో డీలక్స్ ఏసీ బస్సుల్లో పాత చార్జీలను యథావిధిగా పునరుద్ధరణ



వేసవి కాలంలో ప్రయాణికులకు ఉపశమనం కలిగించేందుకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రవేశపెట్టిన ప్రత్యేక సమ్మర్ డిస్కౌంట్ ఆఫర్ ముగిసిందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (౧+ూ=జ) ప్రకటించింది. మూడు నెలల (మార్చి, ఏప్రిల్, మే ) పాటు ఇచ్చిన రాయితీ గడువు ముగియడంతో, జూన్ 1 నుండి మెట్రో డీలక్స్ ఏసీ బస్సుల్లో పాత చార్జీలను యథావిధిగా పునరుద్ధరిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. అయితే ఈ మార్పుపై ప్రయాణికుల్లో ఎలాంటి గందరగోళం లేకుండా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఒక ముఖ్యమైన స్పష్టతనిచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో కొత్తగా ఎలాంటి ఛార్జీలను పెంచలేదని, కేవలం వేసవి కాలం కోసం ప్రత్యేకంగా అందించిన సమ్మర్ డిస్కౌంట్ గడువు మాత్రమే ముగిసిందని పేర్కొంది. కాబట్టి ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి సంస్థకు సహకరించాలని అధికారులు కోరారు. ?తీవ్రమైన ఎండల దృష్ట్యా సామాన్య ప్రయాణికులకు సుఖవంతమైన, ఏసీ ప్రయాణాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే ఉద్దేశ్యంతో టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ సమ్మర్ ఆఫర్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మెట్రో డీలక్స్ మరియు ఈ-మెట్రో ఏసీ బస్సుల్లో ప్రయాణించే వారికి మార్చి 2026 నుండి మే 31, 2026 వరకు ఈ రాయితీలు అందుబాటులో ఉన్నాయి. మూడు నెలల పాటు కొనసాగిన సాగిన ఈ ఆఫర్ గడువు ముగియడంతో జూన్ మొదటి తేదీ నుండి రాయితీకి ముందు ఉన్న పాత టికెట్ ధరలే అమలులోకి వస్తాయి. తీవ్ర వేసవి దృష్ట్యా సామాన్య ప్రయాణికులకు సౌకర్యవంతమైన ఏసీ ప్రయాణాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే ఉద్దేశ్యంతో టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ సమ్మర్ ఆఫర్‌ను నిర్వహించడం జరిగింది. ఈ మూడు నెలల పాటు ఆఫర్‌ను సద్వినియోగం చేసుకొని ఆర్టీసీకి సహకరించిన ప్రయాణికులకు సంస్థ యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేసింది.

# కొనసాగుతున్న దాడులు..

### బార్లు.. నాటు సారా బట్టీలపై తనిఖీలు..



ఎస్టిఎఫ్ టీములతో పాటు ఎక్సైజ్ టీంలు నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహిస్తూ, బార్స్ బార్ల లో ఉన్న లోపాలను తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎస్ టి ఎఫ్ సి టీం రెండు బార్లు, ఎస్టిఎఫ్ ఎ టీం 3 బార్లు, ఎస్టిఎఫ్ ఏ టీం రెండు బార్లు పై దాడులు నిర్వహించి బార్లలో ఉన్నటువంటి లోపాలపై నివేదికలను ఉన్నత అధికారులకు అప్పగించారు. నాగర్ కర్నూల్ లో 600 కేజీల బెల్లం 50 కేజీల ఆలంతో పాటు మరో కేసులో 24 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. మహబూబాబాద్ లో 10 లీటర్ల నాటు సారాను, కొత్తగూడెంలో 12 లీ. నాటు సారతో పాటు బెల్లం పానకాన్ని నేలపాలు చేశారు. నల్లగొండ ఎస్ పరిధిలో 29 లిక్కర్ బాటిల్ లను వివిధ సైజుల్లో ఉన్నటువంటి మొత్తం లిక్కర్ బాటిల్లను అక్రమంగా అమ్మకాలు జరుపుతుండగా పట్టుకున్నారు. ఎస్ టి ఎఫ్ బీ టీం ఎస్సై బాలరాజు సిబ్బంది కలిసి కోణార్క్ ఎక్స్ప్రెస్ లో తనిఖీలు నిర్వహించి నాలుగు కేజీల గంజాయిని పట్టుకున్నారు. గంజాయి నిందితుడు ఎవరనే విషయంపై ఆరా తీస్తున్నారు.

### మొక్కజొన్నను సరళమైన నిభంధనలతో ఈ-వేలం నిర్వహించడం వల్ల తెలంగాణ ప్రభుత్వానికి మునుపటికంటే రూ.202.56 కోట్ల అధిక విలువ లభించింది .

వానాకాలం 2025-26 సీజన్‌లో తెలంగాణ మార్క్‌ఫెడ్ ద్వారా 78,916 మంది రైతుల నుండి కొనుగోలు చేసిన 3,80,187 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న విక్రయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన వినూత్న ఈ-వేలం విధానం ఫలితంగా మునుపటికంటే సుమారు రూ.202.56 కోట్ల అధిక విలువ లభించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు. గత పదేళ్లుగా మార్క్‌ఫెడ్‌లో మొక్కజొన్న విక్రయానికి మొదట గోదాము వారీగా ఈ-వేలం నిర్వహించడం, ఆశించిన ధరలు లభించనప్పుడు ౹షశీ దీఱఀ ూఎర్‌వఎ ద్వారా ఈ-టెండర్లు నిర్వహించడం ఆనవాయితీగా అమలులో ఉంది. ఈ క్రమంలో 01.04.2026న నిర్వహించిన ఈ-వేలంలో సగం పరిమాణానికి మెట్రిక్ టన్నుకు సగటున రూ.14,355 ధర లభించగా, మరో సగం పరిమాణానికి బిడ్డర్లు

# సుదీర్ఘ సేవలకు ఘన వీడ్కోలు.. ఇరుగుల రాజయ్యకు అపూర్వ సన్మానం



జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో సైట్ ఇన్‌స్పెక్టర్ (మున్షీ)గా సుదీర్ఘకాలం సేవలందించిన ఇరుగుల రాజయ్య పదవీ విరమణ సందర్భంగా తోటి సిబ్బంది, అధికారులు, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసిన రాజయ్య శాఖలో మంచి గుర్తింపు పొందారని అధికారులు కొనియాడారు.
ఉద్యోగ జీవితమంతా సహచరులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన రాజయ్య సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రాజయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.

# మరోసారి తన మంచి మనసు చాటుకున్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు

10th లో 582 మార్కులు సాధించిన విద్యార్థిని భవిత ఆర్థిక ఇబ్బందులతో స్కూల్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా మంత్రి దృష్టికిపాలిసెట్ లో 634 వ ర్యాంక్ సాధించానని,సర్టిఫికెట్ వెరిఫికేషన్ రేపే లాస్ట్ డేట్ అని వీడియోలో పేర్కొన్న విద్యార్థినిఉదయమే తన కార్యాలయ సిబ్బందిని అలెర్ట్ చేసి,విద్యార్థిని వివరాలు ఆరా తీసిన మంత్రి కోమటి రెడ్డిస్కూల్ ప్రిన్సిపల్ తో స్వయంగా ఫోన్లో మాట్లాడి,విద్యార్థిని సర్టిఫికెట్స్ తో ఉదయం 10గంటల లోపు మినిస్టర్ క్వార్టర్స్ రావాలని ఆదేశించిన మంత్రిమంత్రి వద్దకు వచ్చిన విద్యార్థిని భవితను దగ్గరికి తీసుకొని ఆప్యాయంగా ముచ్చటించిన మంత్రి..భవిష్యత్ లో ఏమవుతావని ఆరా.. అక్కడికక్కడే ప్రిన్సిపల్ కు స్కూల్ ఫీజు 60వేలు చెల్లించి,విద్యార్థినికి సర్టిఫికెట్స్ అందజేతవిద్యార్థిని తక్షణ ఖర్చుల నిమిత్తం మరో 20వేలు అందజేతభవిష్యత్ ఉన్నత చదువులకు అండగా ఉంటానని విద్యార్థిని భవితకు ధైర్యం చెప్పిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తాను వీడియో చూడకుంటే విద్యార్థిని పరిస్థితి ఏంటి అని ఆందోళన వ్యక్తం చేసిన మంత్రిమానవత్వం ఉన్న ప్రతి మనిషి దేవునితో సమానం.ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి బోడుప్పల్ లోని ఓ ప్రైవేట్ స్కూల్లో చదువుతూ 10థ్ లో 600గాను 582మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థిని భవిత ఉన్నత చదువులకు తన సర్టిఫికెట్స్ కావాలని స్కూల్లో సంప్రదించగా ఫీజు బకాయి చెల్లించాలని స్కూల్ యాజమాన్యం చెప్పింది. భవిత తన కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో స్కూల్ ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక యూట్యూబ్ ఛానెల్ నిర్వహుకులు ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు..ఆ వీడియో సోషల్ మీడియా ద్వారా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారి దృష్టికి వచ్చింది..వెంటనే విషయంపై ఆరా తీసిన మంత్రి తన కార్యాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు..విద్యార్థిని భవిత తల్లి దండ్రులు వెంకన్న- దేవకి తమ వ్యాపారంలో నష్టపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని,విద్యార్థిని స్కూల్ ఫీజు చెల్లించలేని దీన స్థితిలో ఉన్నారని తెలిసింది.వెంటనే స్కూల్ ప్రిన్సిపల్ తో స్వయంగా ఫోన్లో మాట్లాడిన మంత్రి..విద్యార్థిని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో మినిస్టర్స్ క్వార్టర్స్ ఉదయం 10గంటల లోపు రావాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో స్కూల్ ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ తీసుకొని రాగా..అప్పటికే మినిస్టర్స్ క్వార్టర్స్ చేరుకున్న విద్యార్థిని భవితతో మంత్రి ఆప్యాయంగా ముచ్చటించారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తల్లి దండ్రుల దీన పరిస్థితి గురించి తెలుసుకొని మంత్రి చలించిపోయారు. భవిష్యత్ చదువుల గురించి ఆరా తీయగా.. 10వ తరగతిలో 600 మార్కులకు గాను 582 సాధించి స్కూల్ టాపర్ గా నిలిచానని,పాలిసెట్ లో స్టేట్ 634వ ర్యాంక్ సాధించానని,డిప్లొమా చేసి,తర్వాత ఇంజనీరింగ్ చదువుతానని విద్యార్థిని భవిత మంత్రితో తన ఫ్యూచర్ ప్లానింగ్స్ చెప్పింది.ఈ పరిస్థితిలో ఉండి ఇంత టాలెంట్ ఉన్న అమ్మాయికి స్కూల్ ఎందుకు సహకారం అందించలేదు అని మంత్రి స్కూల్ ప్రిన్సిపల్ ను సున్నితంగా మందలించారు. అక్కడికక్కడే స్కూల్ ఫీజు 60వేలు చెల్లించి,సర్టిఫికెట్స్ తీసుకుని విద్యార్థినికి అందజేశారు. అంతేకాకుండా పాలిసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ స్లాట్ బుకింగ్ లాస్ట్ డేట్ అని తెలుసుకుని అందుకు ఏర్పాట్లు చేయాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థిని భవిత ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం కింద 20వేలు అందజేశారు.భవిష్యత్ లో ఉన్నత చదువులకు అండగా ఉంటానని భవితకు మనోధైర్యం చెప్పి,భరోసా కల్పించారు. ల్యాప్ టాప్ కావాలన్న,ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని విద్యార్థిని భవితకు సూచించి ఆల్ ది బెస్ట్ చెప్పారు. తాను వీడియో చూడకుంటే విద్యార్థిని పరిస్థితి ఏంటి అని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్న వారికి సాయం చేసే మంచి గుణం ఉన్న ప్రతి ఒక్కరు దేవునితో సమానమని అక్కడికి వచ్చిన వారికి హితబోధ చేశారు. సాటి మనిషికి ఆపద వచ్చినపుడు స్పందించి సాయం చేసిన వారు తన దృష్టిలో దేవునిగా భావిస్తానని అన్నారు. ఎవరికి తోచిన సాయం వారు అవసరం ఉన్న వారికి చేయాలని సూచించారు.మంత్రి కోమటి రెడ్డి గారి ప్రత్యేక చొరవ,చేసిన సాయాన్ని ఎన్నడూ మర్చిపోలేమన్న విద్యార్థిని,బంధువులు:మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విద్యార్థిని భవిత వీడియోకు వెంటనే స్పందించి చేసిన సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేము అని విద్యార్థిని భవిత,ఆమెతో పాటు వచ్చిన వారు అన్నారు. ఇవాళ పాలిసెట్ స్లాట్ బుకింగ్ లాస్ట్ డేట్ అని తెలిసి,ఉదయమే పిలిపించి వెరిఫికేషన్ లో పాల్గొనే విధంగా సర్టిఫికెట్స్ అందించి మంత్రి గారు తన మంచి మనసు చాటుకున్నారని అన్నారు.పేద విద్యార్థి ఉన్నత విద్య కోసం ఆలోచించే గొప్ప మనసున్న నాయకుడు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అని,వారికి ఋణపడి ఉంటామని తెలిపారు.

# రాష్ట్ర పోలీస్ శాఖ లోని అన్ని విభాగాలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిజిపి సివి ఆనంద్

రాష్ట్రంలో శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించడంతో పాటు ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖలో సమూల సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, డీఎస్పీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, 'సమర్థవంతమైన పోలీసింగ్ ప్రమాణాల అవలంబన' అనే అంశంపై ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ పనితీరుపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మారుతున్న సామాజిక పరిస్థితులు, కొత్త సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ ప్రస్తుత పనితీరులో మార్పు రావాలని ప్రభుత్వం ఆశిస్తోందని డీజీపీ పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, పైఅధికారుల పట్ల గౌరవం లేకపోవడం, అవినీతి వంటి ప్రతికూల ధోరణులకు అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేశారు. పోలీసు సేవలందింపులో గణనీయమైన మార్పు తీసుకురావాలన్నారు. ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ కఠిన క్రమశిక్షణ పాటించాలన్నారు.



గడిచిన మూడు దశాబ్దాలుగా రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ప్రధానంగా మావోయిజం, నక్సలిజం అణచివేతపైనే దృష్టి సారించిందని డీజీపీ గుర్తుచేశారు. గత 15 ఏళ్లుగా నక్సల్స్ ప్రభావం దాదాపుగా తగ్గిపోయినందున.. ప్రస్తుత పోలీసింగ్ అవసరాలకు అనుగుణంగా గ్రేహౌండ్స్, ఎస్ఐబి వంటి ప్రత్యేక విభాగాల ప్రాధాన్యతను పునఃసమీక్షించి, వాటిని పునర్వ్యవస్థీకరించే సమయం వచ్చిందన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తుపదార్థాల (నార్కోటిక్స్) నిర్మూలనకు అధికారులు గట్టిగా కృషి చేయాలని, ఇటీవలి కాలంలో విపరీతంగా పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీవ్రతరం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రతా ప్రమాణాలను క్రమబద్ధీకరించడానికి త్వరలోనే 'ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో'ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రజారోగ్య రక్షణ కోసం ఆహార కల్తీ నిరోధక విభాగాన్ని (ఫుడ్ అడల్టరేషన్ వింగ్), ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూసేందుకు 'విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్' విభాగంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

మహిళల భద్రత, బాలల అక్రమ రవాణా నిరోధానికి పెద్దపీట వేయాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని డీజీపీ స్పష్టం చేశారు. భరోసా కేంద్రాలు, షీ టీమ్స్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లలో సీసీటీఎన్ఎస్ (జజుచీూ 2.0) సాఫ్ట్‌వేర్, ఇతర సాంకేతిక పరిజ్ఞానాల అమలు సరిగా లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సాంకేతిక వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించేందుకు సీఐడీ డీజీ, టెక్నికల్ సర్వీసెస్ డీజీల పర్యవేక్షణలో యువ ఐపీఎస్ అధికారులతో కూడిన ప్రత్యేక 'డీజీపీ టెక్ టీమ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. డేటా విశ్లేషణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 'హాక్ ఐ ఆల్ట్రా', 'టీజీ-కాప్ ఆల్ట్రా' వంటి అధునాతన అప్లికేషన్లను ప్రవేశపెడతామన్నారు. పోలీస్ శాఖలో అంతర్గత క్రమశిక్షణ అత్యంత కీలకమని, కింది స్థాయి అధికారులు ఎల్లప్పుడూ పైఅధికారులకు తగిన గౌరవం ఇస్తూ, తోటి సిబ్బందితో సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. అధికారులు కేవలం పర్యవేక్షకులుగా కాకుండా నిజమైన నాయకులుగా పనిచేయాలన్నారు. శాంతిభద్రతలను కాపాడేటప్పుడు అత్యున్నత నైతిక విలువలు పాటించాలని, ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాలని స్పష్టం చేశారు.

అన్ని జిల్లాల సీపీలు, ఎస్పీలు ప్రతి నెలా 15వ తేదీ లోపు క్రైమ్ రివ్యూ (నేరాల సమీక్ష) సమావేశాలు నిర్వహించాలని, ఆ నివేదికలను అదే నెల 20వ తేదీ లోపు డీజీపీ కార్యాలయానికి, సీఐడీకి పంపాలని ఆదేశించారు. జిల్లాల్లో అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించి, మార్గదర్శకత్వం చేయడానికి నలుగురు ప్రత్యేక డీఐజీలను నియమించాలని యోచిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి యూనిట్ అధికారి నెలకు కనీసం రెండు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఆ వివరాలను స్వహస్తాలతో రికార్డు చేయాలని స్పష్టం చేశారు. వార్షిక తనిఖీలు, క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా.. ప్రతి పోలీస్ యూనిట్ ప్రతిరోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు బాధితుల కోసం సమయాన్ని కేటాయించడం తప్పనిసరి అని ఆదేశించారు.


పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డీజీపీ హామీ ఇచ్చారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు ?6,000 కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇతర బకాయిలపై ఇటీవలే ముఖ్యమంత్రితో జరిపిన సమావేశంలో సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే ?2,000 కోట్లు విడుదలయ్యాయని, మిగిలిన ?4,000 కోట్లను త్వరలో విడతల వారీగా విడుదల చేస్తారని వెల్లడించారు. పెండింగ్ బకాయిలపై సిబ్బంది ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే అన్ని ప్రయోజనాలు అందుతాయని భరోసా ఇచ్చారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో డీజీలు మహేష్ ఎం. భగవత్, వి.వి. శ్రీనివాసరావు, చారు సిన్హాలు ఆయా విభాగాల పనితీరును వివరించారు. ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, ఐజీలు చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు, గజరావ్ భూపాల్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (ఎస్ హెచ్ఓలు), ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి**

**వారం రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేయాలి: మంత్రి దామోదర రాజనర్సింహ**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వారం రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులతో మంత్రి ధాన్యం కొనుగోలు పురోగతి పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం ఎంత మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చింది, ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఎంత మేర రైస్ మిల్లులకు తరలించారు, రైతుల ఖాతాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో జమ అవుతున్నాయా అనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాల లభ్యత,



రవాణా ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు అన్ని విధాల సహకరించాలని తెలిపారు.ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, సబ్ కలెక్టర్ ఉమాహారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేశంలో తొలి గిరిజన ఐఏఎస్ అధికారిగా గుర్తింపు పొందిన "మడవి తుకారం" గారిని స్ఫూర్తిగా తీసుకొని చదవాలి -- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ రోడ్ నెం.10లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సంఘం (ఠ+జువీ=ూ) ఆధ్వర్యంలో నిర్వహించిన "అకాడమిక్ సక్సెస్ మీట్ -- 2026" కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ హాజరయ్యారు..

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ,**

బి గిరిజన సంక్షేమ గురుకులాల్లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం, అత్యుత్తమ వసతులను ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తుందన్నారు..బి

దేశంలో తొలి గిరిజన ఐఏఎస్ అధికారిగా గుర్తింపు పొందిన మడవి తుకారం గారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలని సూచించారు..భవిష్యత్తులో గురుకులాల నుంచి మరింత మంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించాలని ఆకాంక్షించారు..రాష్ట్రంలో సాధారణ విద్యార్థులతో పోటీ పడుతూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి "అకాడమిక్ సక్సెస్ మీట్ -- 2026"కు ఎంపికైన సంక్షేమ గురుకులాల విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు..టెన్త్ క్లాస్‌లో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.10,000 నగదు ప్రోత్సాహకం, మెమొంటోలు మరియు పతకాలను అందజేసి అభినందించారు.. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి సీతక్క ఆదంకి దయాకర్ రాష్ట్ర గురుకులాల కార్యదర్శి కే. సీతా లక్ష్మి గారు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు..

## బాల్క సుమన్ పై పీడీ యాక్ట్ పెట్టాలి.

**విప్ బల్మూర్ వెంకట్**

బాల్క సుమన్ పై పీడీ యాక్ట్ పెట్టాల ని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ప్రజా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు.అరాచక శక్తులుగా మారిన కొందరు బీఆర్ఎస్ నేతలతో శాంతి భద్రతలకు విఘాతం.అని ఫామ్ హౌస్ నుంచి వచ్చే డైరెక్షన్ తోనే కొందరు నేతలు, పథకం ప్రకారం రెచ్చగొడుతున్నార ని మండిపడ్డారు బాల్క సుమన్ ను చట్టపరంగా కఠినంగా శిక్షించాల ని డిమాండ్ చేశారు ప్రజలు, ప్రభుత్వ ఆస్తులపై ఇంకోసారి ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా...శిక్షించాలి. పీడీ యాక్ట్ లు పెట్టాలి.ఉద్యమ సమయంలోనూ యువకులను రెచ్చగొట్టి, వారి ప్రాణాలను పణంగా పెట్టార ని బాల్క సుమన్ అరెస్ట్ పై బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటు.అతనేదో ప్రజల కోసం పోరాటం చేసి అరెస్ట్ ఐనట్లు ఫోజులు ఇస్తున్నార ని అన్నారు బీఆర్ఎస్ నేతల్లో రెండేళ్లకే అసహనం పెరిగిపోయింది.బీఆర్ఎస్ కు ప్రజలు, రైతులు, సింగరేణి కార్మికులు, ఇలా ఎవరి మద్దతు లేకుండా పోయింద ని అందుకే ఫామ్ హౌస్ నుంచి ప్లాన్ చేసి, దాడులు, చేసేందుకు కుట్ర చేశారు.బీఆర్ఎస్ నేతలు తీరు మార్చుకోకపోతే... ఈసారి తెలంగాణలో ఆ పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయం. అని చెప్పారు

## గిరిజన యువతీ యువకులకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

తెలంగాణ ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా యువతకు ఉపాధి మార్గాలను సుగమం చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద ప్రధానంగా ఐటీఈఎస్, లాజిస్టిక్స్, టెలికాం, వ్యవసాయం గృహోపకరణ, దుస్తుల తయారీ, అందం, సంరక్షణ, టూరిజం, హాస్పిటాలిటీ, ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, హెల్త్ కేర్ ,వంటి రంగాలలో నైపుణ్యాలను అందించడం జరుగుతుంది. శిక్షణ అనంతరం అర్హులైన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని,

?పెద్దపల్లి జిల్లాకు చెందిన ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు కోసం కరీంనగర్‌లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చు అని పూర్తి వివరాల కోసం 9441174822 నంబరు నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టిన చరిత్ర కేసీఆర్ ది

కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం తెలంగాణ ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టిన చరిత్ర కేసీఆర్ ది అని సుమన్ వెనక ఉంది కేసీఆర్, హరీష్ అని బీఆర్ఎస్ ముసుగులో మిలిటెంట్లను తయారు చేస్తున్నార ని అన్నారు బీఆర్ఎస్ పార్టీని నిషేధించాల ని డిమాండ్ చేశారు బాల్క సుమన్ కేసీఆర్ ఇంట్లో పాలేరు గా పని చేసాడుపాలేరులను ముందు పెట్టి రాజకీయం చేయాలని కేసీఆర్, కేటీఆర్ కుట్ర చేస్తున్నార ని కేసీఆర్ పెద్ద పాలేరు బాల్క సుమన్‌విధ్వంసాలు సృష్టించడం కోసం కొందరు పోటీ పడుతున్నారుతెలంగాణ రాష్ట్రాన్ని తగలబెట్టాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తుంద ని ఆరోపించారు ఆర్ఎస్ ప్రవీణ్, బాల్క సుమన్ మాట్లాడేటప్పుడు జాగ్రత్తనిరసన చేసే స్వేచ్ఛను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తోంది నిరసన చేస్తే కేసులు పెట్టవద్దని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంద ని చెప్పారు

## రాష్ట్ర హక్కుల పరిరక్షణకే.. తెలంగాణ రక్షణ సేన పుట్టింది: కవిత

మొయినాబాద్: ఏ లక్ష్యాల కోసం తెలంగాణను సాధించుకున్నామో.. వాటి సాధనతో పాటు రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసమే తాము కొత్త రాజకీయ శక్తిగా పుట్టుకొచ్చామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆడబిడ్డల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ జెండా పండుగ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించారు.గతంలో భారాస, ప్రస్తుతం కాంగ్రెస్.. రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోవడం లేదని కవిత ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి గుదిబండగా మారిన జీవో 111 విషయంలోనూ మాట తప్పాయని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ జీవోను ఎత్తేస్తామని హామీ ఇచ్చారు. యువత వ్యాపారం చేసేలా ప్రోత్సహించేందుకు ఎలాంటి గ్యారంటీ లేకుండా రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తాము అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రక్షణ సేనలో చేరారు.

# రైతు చెమటకు ధర లేదు...

# రైతు కన్నీళ్లకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలి

- మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి
- రైతు కన్నీళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత
- 45 రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నిరీక్షణ
- వడ్ల కాపలాలో రైతులే బలవుతున్నారు -- వైద్య ఖర్చులతో అదనపు భారం
- వడ్లు అమ్ముకోలేక,ఆరోగ్యం కాపాడుకోలేక రైతుల దుస్థితి
- వర్షాలతో మొలకెత్తిన వడ్లు..వెంటనే ధాన్యం తరలించాలని డిమాండ్




మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏదులాబాద్ డివిజన్ పరిధిలోని వడ్లు కొనుగోలు కేంద్రంలో డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు గోస -- బీజేపీ భరోసా" కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని రైతులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.గత 45 రోజులుగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే వడ్లను ఎండబోసి,అక్కడే తిని,అక్కడే నిద్రిస్తూ హరిగోశ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తీవ్రమైన ఎండల్లో రైతులు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల పాలవుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని,మరోవైపు అకాల వర్షాలతో వడ్లు తడిసి మొలకెత్తడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.రైతుల కన్నీళ్లు,వారి శాపాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడతాయని హెచ్చరించారు.రైతు ఏడుపు రాష్ట్రానికి మంచిది కాదు.అన్నదాతలను ఇంతగా బాధపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.రైతుల పట్ల బాధ్యత వహించలేని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి అని ఏనుగు సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని,పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని అత్యవసరంగా తరలించే చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కప్పర్గల కరుణాకర్,ఘట్కేసర్ మండల్ మాజీ అధ్యక్షుడు జిల్లా మీడియా కో కన్వీనర్ చల్వాదు ప్రవీణ్ రావు,ప్రధాన కార్యదర్శి పోలు భాస్కర్,శక్తి కేంద్రం ఇంచార్జ్ గాయరు రాజేష్,బిజెపి సీనియర్ నాయకులు రాచకట్ల శ్రీశైలం,గట్టుపల్లి మల్లేష్ ముదిరాజ్,బద్దం నాగరాజు,రామ్ చందర్, హరికృష్ణ, తోటకూరి శ్రీను,సాల్వేరు పాండు,ఆముదం రాము,బర్ల మధు, బిజిలి శ్రీకాంత్,చిరంజీవి,బీజేపీ నాయకులు, కార్యకర్తలు ,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయం కూడా అమ్ముడవుతుందా.....?

న్యాయం ముందు అందరూ సమానమే" అని మన రాజ్యాంగం చెబుతుంది. కానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే ఈ మాటలు కేవలం పుస్తకాలకే పరిమితమైపోయాయని అనిపిస్తోంది. నేటి సమాజంలో డబ్బున్నవారికి ఒక రకం న్యాయం, డబ్బులేని పేదవారికి మరో రకం న్యాయం జరుగుతోందనే భావన ప్రజల్లో బలంగా పెరుగుతోంది.

పేదవాడు అన్యాయం జరిగితే ముందుగా పోలీస్ స్టేషన్ ద్వారం వె లాతాడు. అక్కడే అతని సమస్యలు మొదలవుతాయి. సరైన స్పందన లేకపోవడం, ప్రభావవంతుల ఒత్తిళ్లు, కేసులు నమోదు కాకపోవడం వంటి సమస్యలు అతనిని నిస్సహాయుడిని చేస్తాయి. అదే కేసులో డబ్బున్నవాడు ఉంటే మాత్రం వెంటనే చర్యలు తీసుకుంటారు. ఇది న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. కోర్టుల విషయానికి వస్తే పరిస్థితి ఇంకా క్లిష్టంగా ఉంటుంది. కేసులు సంవత్సరాల తరబడిసాగుతాయి. న్యాయం కోసం పేదవాడు తన సంపాదన అంతా ఖర్చు చేస్తూ చివరకు అలసిపోతాడు.




కానీ ధనవంతుడు మాత్రం మంచి న్యాయవాదులను నియమించుకుని, వ్యవస్థలో ఉన్న లు పోల్స్ ను ఉపయోగించుకుని తనకు అనుకూలంగా తీర్పులు పొందగలుగుతున్నాడు. ఇలాంటి పరిస్థితులు ప్రజాస్వామ్యానికి పెద్ద ముప్పు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో న్యాయం సమానంగా అందకపోతే అది ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుంది. పేదవాడు న్యాయం దొరకదనే భావనతో మౌనంగా ఉంటే, అది సమాజంలో అసమానతలను మరింత పెంచుతుంది.ఈ సమస్యకు పరిష్కారం కోసం ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీస్ వ్యవస్థలో పారదర్శకత పెరగాలి. కోర్టులలో వేగవంతమైన విచారణలు జరగాలి. పేదవారికి ఉచిత న్యాయసహాయం మరింత బలోపేతం చేయాలి. ముఖ్యంగా "డబ్బు ఉన్నవారికి మాత్రమే న్యాయం" అనే భావనను పూర్తిగా తొలగించాలి. చివరగా, న్యాయం అనేది ఒక హక్కు – అది ధనికుడి ప్రత్యేక హక్కు కాదు. పేదవాడి గళం కూడా వినిపించే రోజే నిజమైన ప్రజాస్వామ్యం సాకారం అవుతుంది.

# రైతులు ఎవరు కూడా అధైర్యపడవద్దు

- ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేసి మిల్లులకు తరలించేందుకు కృషి చేస్తాం
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్



బీబీనగర్ మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ట్రాన్స్పోర్ట్ మరియు రైస్ మిల్లర్లతో మాట్లాడి కొనుగోలును వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ అన్నారు.సెంటర్ నిర్వాహకులతో మాట్లాడి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే వేగంగా సంబంధిత మిల్లర్లతో మాట్లాడి పంపించాలని ఆదేశించారు.అదే విధంగా లారీలను పిలిచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు పంపి,మిల్లు వద్దకు వెళ్లి మిల్లర్లతో మాట్లాడి వేగంగా ధాన్యాన్ని సేకరించాలని సూచించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.రైతులు ఎవరు కూడా అధైర్యపడవద్దని ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేసి మిల్లులకు తరలించందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్,వార్డ్ సభ్యులు తొర్పునూరి రవి గౌడ్,న్యాలపట్ల అజయ్ గౌడ్,మాజీ సర్పంచ్ రక్తని కృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు మేకల కుమారస్వామి,రక్తని మల్లేష్,మేకల మల్లేష్,బుయ్య బసవయ్య,పబ్బతి రవి,రక్తని జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించాలి

- మహిళా విద్యా,సామాజిక అంశాలు అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్



బీబీనగర్ మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో మహిళా వారోత్సవాల్లో భాగంగా శనివారం రోజున ఉల్లాస్ అవగాహన ర్యాలీ 'ఇందిరా మహిళా శక్తి' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి,వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడం మహిళా విద్యా మరియు సామాజిక అంశాలు అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుర్రి సుదర్శన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల మహేష్ గౌడ్ మరియు ఏపిఎం మీనా,సీసీ లు పరుశురాం,నర్మధ,శ్రీలత,వివో అధ్యక్షురాలు, వివోఏలు, లావణ్య, నాగమణి,ప్రమీల,భాగ్య,అనిత,మంజుల,స్వప్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# పహాడీనగర్ లో - వోల్టేజ్ సమస్య పరిష్కారం

- ఎమ్మెల్యేకి,విద్యుత్ అధికారులకి ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్ లయిక్ అహ్మద్



భువనగిరి పట్టణంలోని 30వ వార్డ్ పహాడీనగర్ లో గత కొన్ని నెలల నుండి ఎస్ఎస్ 32 ట్రాన్స్ఫార్మర్ మీద లో-వోల్టేజ్ సమస్య ఉండెను ఇట్టి సమస్య వల్ల వార్డులోని ప్రజల ఇండ్లలో ఎలక్ట్రికల్ పరికరాలు కాలిపోవడం వంటి సమస్యలు వచ్చేవి.ఇట్టి సమస్యను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొని పోగా,వారు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడడం జరిగింది.ఆ తర్వాత విద్యుత్ డిఈఈ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.అందులో భాగంగా శనివారం రోజున పహాడీనగర్ 30వ వార్డులో ఎస్ఎస్ 32 పై పాత ట్రాన్స్ఫార్మర్ 100 కె.వి ఉండెను దాని స్థానంలో నూతన ట్రాన్స్ఫార్మర్ 160 కె.వి మార్చడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మరియు విద్యుత్ అధికారులకు,వార్డు సిబ్బందికి వార్డు ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు

# కుక్కలు,కోతుల సమస్యలను నివారించాలి

- పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం



భువనగిరి పట్టణ బిఆర్ఎస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి కౌన్సిలర్లు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు.భువనగిరి పట్టణంలో నిత్యం ప్రజలు కుక్కలు మరియు కోతుల బారినపడి గాయాలు ఈ మధ్యకాలంలో కావడం జరుగుతుంది.తారకరామ నగర్ లో ఒక బాబు కన్ను కోల్పోవడం జరిగింది.మరియు నిన్న హౌసింగ్ బోర్డులో చిన్న బాబు తీవ్ర గాయాల పాలు కావడం జరిగింది.అయినా కూడా మున్సిపల్ పాలకవర్గం మరియు అధికారులు మొద్దు నిద్ర నటిస్తూ,ఎమర్జెన్సీ కానీ వాటికి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం,కానీ నిజంగా అత్యవసరం ఉన్న వాటికి చర్చించక పోవడం చాలా బాధాకరం విషయం.ఈ మధ్యలో సుప్రీంకోర్టు కూడా వీధి కుక్కల మీద ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.అయినప్పటికి భువనగిరి పట్టణంలోని 35వార్డు లలో కుక్కలను మరియు కోతులను వెంటనే పట్టాలని లేనియెడల మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది.మరియు భువనగిరి పట్టణంలో మెప్మా విభాగంలో భారీ అవినీతి జరిగిందని చాలా రోజులుగా ఆరోపణలు వస్తున్న మున్సిపల్ కార్యాలయం నుండి ఈరోజు వరకు కూడా ఎంత అవినీతి జరిగిందో పేపర్ ప్రకటన కానీ అవినీతి చేసిన అధికారుల మీద ఆర్పీల మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారు ఇప్పటివరకు ప్రజలకు తెలియజేయలేదు.మున్సిపల్ కమిషనర్ వెంటనే అవినీతి చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని,లేనియెడలో బిఆర్ఎస్ పార్టీ తరపున రానున్న రోజులలో పోరాటం చేస్తామని తెలియజేయడం జరిగింది.

# మానవత్వ దృవంతో చిన్నారి పాప కీ అండగా గల్ఫ్ సేవ పౌండేషన్



మే 30 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ధర్మారం గ్రామంలో ఇటీవల కొన్ని రోజుల క్రితం నెమలికొండ ప్రమీల అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది వారికీ ఒక పాప ఉంది తల్లిని కోల్పోయిన చిన్నారికి మానవత్వ ధ్రువంతో సహకారంగా గల్ఫ్ స్వచ్ఛందా సేవా పౌండేషన్-ధర్మారం గ్రామం ఆధ్వర్యంలో సేకరణ నిర్వహించడం జరిగింది సేవా భావంతో దాతలు గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు ఊరివాళ్ళు ముందుకు వచ్చి వారి సహాయాన్నీ అందజేశారు ఆ చిన్నారికి భవిష్యత్తులో భరోసా కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం లో ఆమె పేరు మీద 29000/- వేల రూపాయలు డిపాజిట్ చేయడానికి ఈరోజు కమిటి సభ్యులు అందరి సమక్షంలో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతి మాట్లాడుతూ గ్రామంలోని పాపకు సహాయం చేసిన గ్రామస్తులు అందరికీ ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతి కట్కూరి లచ్చన్న గుమ్ముల లింగేశ్వర్ చిట్యాల శేఖర్ తడ్కపెల్లి తిరుపతి చిట్యాల శ్రీనివాస్ తడ్కపెల్లి రాములు అసది గంగాధర్ మరియు వారి కుటుంంబ సభ్యులు పాల్గొన్నారు

# వినాయక్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఏర్పాటు

- ఆత్మగౌరవ సభ విజయవంతానికి కృషి చేయాలి -- జోగు కుమారస్వామి



మల్కాజిగిరి వినాయక్ నగర్‌లోని శ్రీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, కార్మికుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ జూన్ 8న నిర్వహించనున్న ఆత్మగౌరవ సభకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సభను విజయవంతం చేసేందుకు కార్మికులు, సంఘ సభ్యులు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఇటీవల మే 16న కొందరు సెంట్రింగ్ కాంట్రాక్టర్లు చేపట్టిన బంద్ సందర్భంగా తాపీ మేస్త్రీలను ఉద్దేశించి చేసిన అవమానకర వ్యాఖ్యలు కార్మికుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని సమావేశంలో ఆవేదన వ్యక్తమైంది. ఆ వ్యాఖ్యలను సంఘం తీవ్రంగా ఖండిస్తూ, సంబంధిత వ్యక్తులు తాపీ మేస్త్రీలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని నూతన అధ్యక్షుడు జోగు కుమారస్వామి డిమాండ్ చేశారు.

అలాకాకపోతే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్మికుల గౌరవాన్ని కించపరిచే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జోగు శ్రీనివాస్, జి. సైదులు, కె.వి. రాకేష్, బి. బాలనర్సింహం, జి. రాజలింగం, జె. అబ్బన్న, ఆర్. నర్సింహం, ఎం. రమేష్, మొహమ్మద్ సాదిక్, జి. కుమార్, ఇ. గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా జోగు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా బి. బాలనర్సింహం బాధ్యతలు స్వీకరించారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుంది ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్

- ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణ హరి



ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుందని పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట,తిమ్మాపూర్ అగ్రహారం,గ్రామాలలో ఇప్పటికే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్య అమల్లో ఉండగా తాజాగా 2026 -- 27 విద్యా సంవత్సరంలో మరో ఆరు గ్రామాలలోనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను అందించడానికి ప్రభుత్వం అనుమతించిందని మండల విద్యాధికారి గాలిపెల్లి కృష్ణ హరి తెలిపారు.బొప్పాపూర్ కిషన్ దాస్ పేట నారాయణపూర్ బండలింగంపల్లి దుమాల వెంకటాపూర్ గ్రామాలలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగు సంవత్సరాల వయసు నిండిన పిల్లలను చేర్పించి ప్రీ ప్రైమరీ (నర్సరీ,ఎల్ కే జీ యూకేజీ) విద్యను అందించడానికి జూన్ 12 నుండి తరగతులు నిర్వహించబడునని 9 గ్రామాల ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రభుత్వ ప్రీ ప్రైమరీ విద్యను వినియోగించుకొని తమ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలని మండల విద్యాధికారి సూచించారు

## మన హక్కులు -- మన గొంతు" నినాదంతో మాక్ పార్లమెంట్ నిర్వహణ.....

- సభాపతులుగా, మంత్రులుగా మారిన విద్యార్థినులు.....
- బాలికల గొంతుకకు వేదికగా మాక్ పార్లమెంట్......
- హక్కులు, భద్రత, విద్య అంశాలపై విద్యార్థుల చర్చలు.....
- స్నేహ కార్యక్రమంలో బాలికల చురుకైన భాగస్వామ్యం.....
- ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపు.....
- స్నేహ కార్యక్రమంలో ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్.....
- ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన స్నేహ కార్యక్రమం (మాక్ పార్లమెంట్)......
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....





ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా మాక్ పార్లమెంట్ నిర్వహణ ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.
శనివారం, బాలల హక్కులు, బాలికల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, సామాజిక సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ – గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్నేహ సంఘాల సభ్యుల మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన బాలికలు సభాపతి, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులు, ప్రజా ప్రతినిధుల పాత్రలను పోషిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా నిర్వహించారు. సభా నిర్వహణ, చర్చలు, ప్రశ్నోత్తరాల ద్వారా తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరిచారు.మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల భద్రత, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, పోషకాహారం, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యాభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించాలని, పాఠశాలల్లో పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సురక్షిత వాతావరణం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు.బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని విద్యార్థులు కోరారు. ప్రతి బాలుడు విద్యను పొందే హక్కు కలిగి ఉన్నందున చిన్నారులను పనుల్లో నిమగ్నం చేయకుండా పాఠశాలల్లో చేర్పించేందుకు సమాజం బాధ్యత వహించాలని అభిప్రాయపడ్డారు.
బాలికల భద్రతకు సంబంధించి పోక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వంటి అంశాలపై మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ వేధింపులు లేదా మోసాలు ఎదురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్‌ను సంప్రదించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.యుక్త వయసు బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందే ఈ స్నేహ సంఘాలు అని, ప్రతి గ్రామ పంచాయతీలో ఈ సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు. బాలికల రక్షణ, సంరక్షణ కింద బాల్య వివాహాల నిర్మూలనకు 1098 చైల్డ్ లైన్ నంబర్ లో సంప్రదించాలని, ఇంట్లో ఏమైనా సమస్య తలెత్తితే సఖి సహాయ కేంద్రం 181, పోలీస్ 100 కు డయల్ చేయాలని, అలాగే రాష్ట్రంలో గుట్కా, పొగాకు, గంజాయి విక్రయాలు, సరఫరాపై నిషేధం ఉందని, అలాంటి అలవాట్లకు ఎవరైనా బానిస అయితే, విక్రయాలకు ఎవరైనా పాల్పడితే ఈగల్ బృందం 1908 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని కోరారు.పాఠశాలల్లో తరగతి గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి వాటి గురించి ఈ స్నేహ సంఘాలు చర్చించాలని, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.
పాఠశాలలు, కళాశాలల్లో బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోక్సో (పోకసో ) చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, బాలల రక్షణకు సంబంధించిన ఇతర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఏవైనా వేధింపులు, హింస (లేదా) భద్రతా సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే ఫిర్యాదు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు.విద్యార్థుల్లో మంచి నడవడి, నైతిక విలువలు, పరస్పర గౌరవ భావన పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.
బాలికలు విద్య, ఆరోగ్యం, భద్రతతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, తమ భవిష్యత్తును తామే నిర్మించుకునే స్థాయికి ఎదగాలని సూచించారు. జీవితంలో ఏ రంగాన్ని ఎంచుకున్నా కష్టపడి పనిచేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు.సాధికారత అంటే కేవలం ఉద్యోగం (లేదా) ఆర్థిక స్వావలంబన మాత్రమే కాదని, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, ఆత్మగౌరవం, సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించడం కూడా సాధికారతలో భాగమేనని వివరించారు. బాలికలు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని, వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు.పనిచేసే ప్రతి సందర్భంలో నైతిక విలువలు (ఇతిక్స్ ) పాటించాలని, జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నా నీతి, నిజాయితీ, మానవతా విలువలతో రాజీ పడకూడదని చెప్పారు. మంచి వ్యక్తిత్వమే జీవిత విజయానికి పునాదిగా నిలుస్తుందని స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా 14000 మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా తీర్చిదిద్దారని అన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ భద్రత, స్టాకింగ్ వంటి నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు.
మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో వక్తృత్వ నైపుణ్యాలు, నాయకత్వ సామర్థ్యాలు, సమస్యలను విశ్లేషించే దృక్పథం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు.బాలికల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థినులకు ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలు, లక్ష్య సాధన కోసం అనుసరించాల్సిన మార్గాలపై ప్రత్యేక అవగాహన ఉండాలని తెలిపారు. తమ అభిరుచులు, ప్రతిభకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు.బాలికల భద్రత దృష్ట్యా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటి వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. మహిళలు, బాలికల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో (పోకసో ) చట్టం, స్టాకింగ్ వంటి నేరాలపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలనిసూచించారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, వేధింపులపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు.అనంతరం మాక్ పార్లమెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఉల్లాస్ కింద ట్రైనర్, లెర్నర్ లకు ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జెడ్పి సీఓ ఎల్లయ్య, డిఆర్.డి.ఓ శ్రీనివాసరావు, డీఎస్పీ ప్రసన్నకుమార్ , బి డబ్ల్యు ఓ హేమా భార్గవి , అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎ సి సి ప్రాంతంలో గల హనుమాన్ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతి, నిల్వ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ దాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.
మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వాసవి, అంబికా సాయి, సప్తగిరి రైస్ మిల్లులతో పాటు సారంగపల్లి, పొన్నారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, ధాన్యం దిగుమతి, సి ఎం ఆర్ ప్రక్రియలను పరిశీలించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసి తరలించిన మొక్కజొన్నలను సైతం గోదాములలో నిలువ చేయాలని తెలిపారు. అనంతరం నస్పూర్ మండలంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ఐ వద్ద డివైడర్ మార్గం ఏర్పాటు చేయాలి

- ఆర్ అండ్ బీ అధికారులను కలిసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి
- ప్రజల అవసరాలే ప్రాధాన్యం.. సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి
- ప్రజా సౌకర్యాల కోసం అధికారులతో సమన్వయం





మేడ్చల్ నియోజకవర్గ ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలకు సంబంధించిన పలు అంశాలపై మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,మేడ్చల్ రూరల్ జిల్లా యువమోర్చా అధ్యక్షులు బందారు పవన్ రెడ్డితో కలిసి ఆర్ అండ్ బీ శాఖ చీఫ్ ఇంజనీర్ పి.ధర్మారెడ్డి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.ప్రకాష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నారపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా సిపిఆర్ఐ (సిపిఆర్ఐ) సమీపంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని డివైడర్ వద్ద ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.ప్రస్తుతం స్థానికులు,ఉద్యోగులు మరియు వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి,ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.సిపిఆర్ఐ ప్రాంతంలో డివైడర్ మార్గం ఏర్పాటు చేస్తే స్థానిక కాలనీల ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉందని ఏనుగు సుదర్శన్ రెడ్డి వివరించారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని,సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఉపయోగపడే పనుల కోసం నిరంతరం కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

## ఆల్ అమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దాసరి పాండు ఎన్నిక



భువనగిరి:-సిఐటియు ఆధ్వర్యంలో జనగాం జిల్లా కేంద్రంలో ఆల్ అమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగో మహాసభ గ్లోరీ ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ మహాసభలో ఆల్ హ మాలి వర్కర్స్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న దాసరి పాండును రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా రైస్ మిల్ గోదాము మార్కెట్ గ్రామీణ హమాలీ రైల్వే తదితర హమాలీ కార్మికులుగా పనిచేస్తున్న హమాలి కార్మికుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నాయని,హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,అనేక పోరాటాలు నిర్వహిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేవని,అనేక రకాలుగా పనిచేస్తున్న హమాలి కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కూలి రేపు ఇవ్వడం లేదని,కార్మిక చట్టాలైన ఈఎస్ఐ,పిఎఫ్ పెన్షన్ సౌకర్యం కల్పించకపోగా యాజమాన్యాలు అనేక సందర్భాల్లో ఆక్సిడెంట్లు జరిగిన పట్టించుకోకపోవడంతో అమాలి కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,అమాలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరినీ ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు.

## టి.జి.ఆర్.టి.సి లో 38 ఏళ్ల సుదీర్ఘ సేవలు స్టేషన్ మాస్టర్ అజీమ్ ఆత్మీయ పదవి విరమణ వీడ్కోలు




ఆర్.ట.సి ప్రజా రవాణా వ్యవస్థలో 38 సంవత్సరాల పాటు సుదీర్ఘమైన సేవలు అందించి కూకట్పల్లి డిపో ప్రశాంత్ నగర్ బస్టాండ్ స్టేషన్ మాస్టర్ ఎస్.కె అజీమ్ గారు పదవి విరమణ పొందడం జరిగినది వారికి రాణిగంజ్ డిపో డిపో మేనేజర్ ఏ శ్రీధర్ గారి మరియు అసిస్టెంట్ మేనేజర్ మొహమ్మద్ అలీ గారి ఆదేశానుసారం రాణిగంజ్ డిపో ఉద్యోగులు వారికి ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో సుద్దాల సురేష్ గారు మహమ్మద్ రషీద్ ఎస్. ధర్మేందర్ ఆర్.ఎస్ గోవిందరాజ్ వెంకటేష్ జయ ఆంజనేయులు వేణుమాధవ్ ఎన్ శ్రీనివాస్ ఏ డి సి వెంకటేష్ గారు మొదలగున వారు పాల్గొని వారిని గౌరవంగా సత్కరించడం జరిగినది వారు గతంలో రాణిగంజ్ డిపో డ్రైవర్ గా విధులు నిర్వహించడం ఎన్నో అవార్డులు రివార్డులు పొందడం ఏడీసీగా పదోన్నతి పొంది కూకట్పల్లి డిపోకు ట్రాన్స్ఫర్ కావడం వల్ల వారి అభిమానులు అందరూ మాట్లాడుతూ అభిమానం ఎంతో గొప్పదని అందరూ తెలియజేయడం జరిగినది వారి శేష జీవితం నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో భోగభాగ్యాలతో ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ రాణిగంజ్ డిపో ఉద్యోగులు

## ఉచిత కుటుంబ సలహా కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్



బీబీనగర్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో డిఆర్డిఏ – ఎస్ఇఆర్పి ద్వారా కమ్యూనిటీ నిర్వహణలో ఉచిత కుటుంబ సలహా కేంద్రం ( జెండర్ రీసోర్స్ సెంటర్ జిఆర్సి) ని బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఆడిసనల్ డిఆర్డిఓ జంగారెడ్డి,డీపీఎం ఐబీ ప్రభాకర్,డీపీఎం నాన్ ఫ్రమ్ రవీందర్,ఏపీఎం హెచ్డి రమణ,ఏఎస్ఐ కర్ణాకర్ రెడ్డి,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తీరుమని ప్రజావాణి,కార్యదర్శి బాలమణి,ఏటీఎం రచ్చ మీనా,సీసీలు పరుశరామ్,శ్రీలత,నార్మధ,అకౌంటెంట్ స్వప్న మరియు జిఆర్సి సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు బానోత్ కవిత,పొట్ట సరిత,పొట్ట సంధ్యారాణి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పార్టీ బలోపేతానికి బీజేపీ కార్యకర్తలే బలమైన శక్తి -- మురళీధర్ రావు



నేరెడ్మెట్‌లో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్ రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.
అలాగే నాయకత్వ లక్షణాలు, పార్టీ నిర్మాణంలో కార్యకర్తల బాధ్యతలు, సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతపై విస్తృతంగా మార్గనిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ శిక్షణ అభియాన్ ద్వారా కార్యకర్తల్లో నూతన ఉత్సాహం, కార్యదీక్ష పెంపొందుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 21, 26వ వార్డు లలో జరిగిన పారిశుద్ధ్య పనులు



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణం లోని 21,26వ వార్డులలో పారిశుద్ధ్య పనులను చేపట్టడం జరిగినది. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ వేణు బాబు పర్యవేక్షణలో డ్రైనేజీ పనులు, వ్యర్థాల క్లీనింగ్, తాగునీటి సమస్యలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, 21వ వార్డు అధ్యక్షులు గాజుల గణేష్, 58వ బూత్ ఇన్‌చార్జ్, ఎస్కే జానీ బాషా దగ్గరుండి మున్సిపల్ సిబ్బందితో చేయించడం జరిగింది.



## టాక్సిక్ సెట్‌లో 'హాయ్, హలో' కూడా వద్దన్నారు: కియారా అద్వాణీ


యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' ఈ సినిమాలో కియారా అద్వాణీ ఒక కీలక పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె .. టాక్సిక్ సెట్‌లో తన అనుభవాన్ని పంచుకున్నారు. సెట్‌లోకి అడుగుపెట్టగానే ఎవరికీ 'హాయ్, హలో' చెప్పొద్దని దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తనకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని నటి వెల్లడించారు."గీతూ ఒకసారి నాకు ఫోన్ చేసి.. 'రేపు నువ్వు సెట్‌కి రాగానే పూర్తిగా ఆ పాత్రలోనే ఉండాలి' అని అన్నారు. సాధారణంగా నేను సెట్‌లోకి రాగానే అందరినీ పలకరిస్తూ హాయ్, ఎలా ఉన్నారు, గుడ్ మార్నింగ్ అని చాలా ఉత్సాహంగా మాట్లాడే మనిషిని. కానీ ఆమె మాత్రం.. 'ఎలాంటి మర్యాదలు, పలకరింపులు వద్దు. నువ్వు నేరుగా ఆ క్యారెక్టర్ జోన్‌లోకి వచ్చేయాలి. నీ టీమ్‌తో సహా ఎవరికీ హాయ్, హలో చెప్పడానికి వీల్లేదు. పూర్తిగా నీ పాత్రకు సంబంధించే ఆలోచించాలి' అని చెప్పారు. ఆమెకు ఉన్న నిబద్ధత చూసి ఆశ్చర్యపోయా" అని కియార తెలిపారు.ఈ సినిమాలో తన పాత్ర కోసం కన్నడలో మాట్లాడటం కూడా తనకో పెద్ద సవాలుగా మారిందని కియార అన్నారు. ఎందుకంటే ఒకే సీన్‌ను మొదట ఇంగ్లిష్‌లో, ఆ తర్వాత కన్నడలో షూట్ చేసేవారని తెలిపారు. షూటింగ్‌కు ముందు రోజు రాత్రంతా కూర్చుని డైలాగులను బట్టీ పట్టాల్సి వచ్చేదని చెప్పారు. ఇక ఇందులో యశ్‌తో పాటు ఐదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ నటిస్తున్నారు.

## వారణాసి స్టిల్స్ లీక్..జక్కన్న మౌనం






టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై అభిమానులు, సినీ వర్గాల్లో ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇటీవల విడుదలైన టీజర్‌తో ఈ చిత్రం ప్రేక్షకులను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లబోతోందనే సంకేతాలు మరింత బలపడ్డాయి. అయితే సినిమా షూటింగ్ ఎంత వేగంగా సాగుతోందో, అంతే వేగంగా లీకుల సమస్య కూడా చిత్రబృందాన్ని వెంటాడుతోంది. ముఖ్యంగా రాజమౌళి సినిమాల విషయంలో భద్రతా చర్యలు అత్యంత కట్టుదిట్టంగా ఉంటాయని పేరుంది. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాల సమయంలో కూడా లీకులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం వరుసగా కొన్ని విజువల్స్ బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలల క్రితం మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్న కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్రబృందంపై రాజమౌళి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని యూనిట్ సభ్యులను హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది.ఆ తర్వాత కొంతకాలం పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, తాజాగా మరోసారి లీకుల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల చిత్రీకరించిన ఉగ్రభట్టి గుహల నేపథ్యంలోని కీలక సన్నివేశాలకు సంబంధించిన కొన్ని విజువల్స్ సోషల్ మీడియాలో దర్శనమివ్వడంతో అభిమానులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ దృశ్యాలు సినిమా కథలో కీలక భాగంగా భావిస్తున్న నేపథ్యంలో వాటి లీక్ కావడం యూనిట్‌కు ఆందోళన కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది నెటిజన్లు ఈ లీకులు ఉద్దేశపూర్వకంగా బయటకు వచ్చినవై ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు లీకైన సన్నివేశాలు తుది చిత్రంలో ఉండకపోవచ్చని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొందరు మాత్రం రాజమౌళి తనదైన శైలిలో పరిస్థితిని హ్యాండిల్ చేస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారని భావిస్తున్నారు.




## పులి-మేకతో రోజా రీ ఎంట్రీ

సీనియర్ నటి, ఫైర్ బ్రాండ్ రోజా సెల్వమణి ఒకప్పుడు తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రోజా.. రాజకీయాల్లోకి వచ్చాకా సినిమాలు తగ్గించారు. ఇక తాజాగా రోజా తమిళ్ సినిమాలో రీఎంట్రీ ఇచ్చారు. దాదాపు 12 ఏళ్ళ తరువాత ఆమె నటిస్తోన్న చిత్రం లెనిన్ పాండియన్. ఈ సినిమా తెలుగులో పులి మేక అనే పేరుతో రిలీజ్ కానుంది. డి.డి. బాలచంద్రన్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించారు. ఈ చిత్రంలో గంగై అమరన్, దర్శన్ గణెళిశన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే పులి మేక చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం గ్రామీణ నేపథ్యం, రాజకీయాలు, మరియు పోలీసు వ్యవస్థ చుట్టూ తిరిగే ఒక పవర్‌ఫుల్ సామాజిక డ్రామాగా రూపొందింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఒక సామాన్య రైతు స్వేచ్ఛగా జీవించలేకపోతున్నాడనే బలమైన సంభాషణతో ఈ ట్రైలర్ మొదలయ్యింది. ఇంకోపక్క కానిస్టేబుల్ గా హీరో ఎన్ని అవమానాలు పడుతున్నాడో చూపించారు. పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్లపై జరిగే అణిచివేత, ఉన్నతాధికారుల అహంకారం, మరియు మట్టి మాఫియా వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. చట్టం, న్యాయం, మరియు అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా జరిగే పోరాటమే ఈ సినిమా కథగా తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రోజా ఒక వయస్సు మళ్ళిన మహిళగా కనిపించారు. మరి ఈ చిత్రంతో రోజా రీఎంట్రీ ఎలా ఉండబోతుందో చూడాలి.




## రికార్డులు తిరగరాస్తున్న కరుప్పు

### 300 కోట్ల వసూళ్లను దాటిన మూవీ

తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. టాలెంటెడ్ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. డివైన్ ఎలిమెంట్స్, కమర్షియల్ అంశాలు, భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. 'కరుప్పు' కథలోని ఆధ్యాత్మిక నేపథ్యం, భారీ స్థాయి విజువల్ ట్రీట్, కమర్షియల్ ఎలిమెంట్స్ సమతుల్యత సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. ప్రేక్షకులను ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు ఆసక్తిగా కట్టిపడేసే విధంగా దర్శకుడు ఆర్జే బాలాజీ కథను తెరకెక్కించారని సినీ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.




## దర్శకుడు సంపదీప్ రెడ్డి సమర్పణలో రోమాచంకం

అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అది 'పెద్ది'లో రామ్ చరణ్ ఆడే నాలుగో ఆట: బొమన్ ఇరానీ



స్పోర్ట్స్ డ్రామాగా రానున్న 'పెద్ది'లో రామ్ చరణ్ మూడు గేమ్స్ ఆడుతాడని ట్రైలర్‌తో ప్రేక్షకులకు చెప్పేశారు. అయితే, ఈ సినిమాలో చరణ్ నాలుగో ఆట కూడా ఆడతాడని బాలీవుడ్ నటుడు బొమన్ ఇరానీ తాజాగా చెప్పారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో బొమన్ ఇరానీ కీలకపాత్రలో నటించిన విషయం తెలిసిందే. జూన్ 4న 'పెద్ది' విడుదల కానుండడంతో టీమ్ వరుస ఇంటర్వ్యూలతో సినిమా విశేషాలు పంచుకుంటోంది. తాజాగా ఓ బాలీవుడ్ మీడియాతో చరణ్, జాన్వీ, బొమన్ ఇరానీ ముచ్చటించారు.

రామ్ చరణ్ మాట్లాడుతూ.. "పెద్దిలో చేసిన పాత్ర ఇప్పటి వరకూ నా కెరీర్‌లో చేయలేదు. అది పూర్తిగా భిన్నమైంది. ఈ సినిమాలో చాలా మందితో కలిసి నటించడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నాను" అని అన్నారు. ఇక 'పెద్ది'లో రామ్ చరణ్ నాలుగు ఆటలు ఆడతారని బొమన్ ఇరానీ చెప్పారు. ఇప్పటికే ట్రైలర్ లో కుస్తీ, క్రికెట్, రన్నింగ్ చూశారని.. దీంతో పాటు నాలుగో ఆట కూడా ఆడతారని, అదే డ్యాన్స్ అని అన్నారు. చరణ్ తన డ్యాన్స్‌తో అదరగొట్టాడని మెచ్చుకున్నారు. ఈ సినిమా కోసం రామ్ చరణ్ చాలా కష్టపడ్డారని తెలిపారు. గుర్తింపు కోసం ఎంత దూరమైనా వెళ్లొచ్చని 'పెద్ది' నిరూపిస్తుందని బొమన్ ఇరానీ అన్నారు.

**హీరోలకు ఉండే ఎంట్రీ సీన్: జాన్వీకపూర్**

'పెద్ది'లో జాన్వీ కపూర్ 'అచ్చియ్యమ్మ' పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఆ పాత్ర గురించి జాన్వీ మాట్లాడుతూ.. "అందరినీ శాసించే పాత్ర ఇది. దర్శకుడు దీని గురించి చెప్పగానే చాలా నచ్చింది. ఉత్సాహంగా అనిపించింది. అందరిపై ఆధిపత్యం చెలాయించాలనే చూస్తుంటుంది. అచ్చియ్యమ్మలో నాకు అదే నచ్చింది. ఇలాంటి పాత్రలు చాలా అరుదుగా వస్తుంటాయి. చిన్న పట్టణంలో పుట్టిన అమ్మాయిలకు బిడియం ఎక్కువగా ఉంటుంది. ఈ పాత్ర మాత్రం పూర్తి భిన్నంగా, బోల్డ్‌గా ఉంటుంది. ఈ సినిమాలో నా ఎంట్రీ సీన్ చాలా ఆకట్టుకుంటుంది. సాధారణంగా అలాంటి సీన్స్ హీరోలకు ఉంటాయి" అని తెలిపారు.